2-667

సమాలోచన



జాతీయ సాంస్కృతిక పక్షపత్రిక

సంపాదకుడు: విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి

సంపుటము 11 రాజమహేంద్రవరము 1-3-1988 సంచికలు 8, 9

ఈ సంచికలో

రాబోవు సంచికలో :- రవివర్మ చిత్రాల్లో కరుణరసం, సాహిత్యభారతి, స్వరమాలిక, ధూర్జటి-రాజదూషణము, తెలిసిన పలుకుల వెంది-క్రైస్తవుల క్రైస్తవాద్భుతాలు, వేమగంటి సాహితీ సమాలోచన మొదలగునవి ఉంటాయి.

1, 16 తేదీలలో ప్రచురింపబడును.

చందా : సంవత్సరమునకు రు. 12.00.
అర్ధసంవత్సరమునకు రు. 6.50.

విడిప్రతి 60 పై.

★ సమాలోచన ★

* జాతీయ సాంస్కృతిక పక్షపత్రిక *

సంపాదకుడు. విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి
Retired Telugu Lecturer, V. T. J. College, Rajahmundry·

అడిదము సూరకవి - చంద్రాలోకము

'సాహిత్యకోవిద'
—శ్రీ ద్రావిడి రామం, *B A, B L, B.Ed*,

ఉత్తరాంధ్ర సాహిత్యంలో మధ్యాహ్న దిన మార్తాండునిలాగ తన ప్రతిభను విజృంభింపచేసిన విద్వత్కవి అడిదం సూరన్న - ఈయన "కవిజనరంజన" మనే మూడాశ్వాసాల శృంగారప్రబంధాన్నీ, చంద్రాలోక మనే అలంకారశాస్త్రాన్నీ, కవిసంశయవిచ్ఛేద మనే ఛందోలక్షణ గ్రంథాన్నీ, ఆంధ్రనామశేష మనే నిఘంటువును, రామలింగేశ శతకాన్నీ, రామదండకాన్ని రచించేడు చంద్రమతీ హరిశ్చంద్రులవివాహాన్ని వైభవోపేతమైన ప్రబంధంగా ఈకవి తీర్చి దిద్దడంచేత, 'పిల్లవసుచరిత్ర' అనే ప్రశస్తి కవిజనరంజనానికి లభించింది. చంద్రాలోకము, కవిసంశయ విచ్ఛేదము అనే గ్రంథాలు ఈయన పాండిత్య ప్రకర్ష ప్రబల నిదర్శనాలు.

1900 సంవత్సరంలో చాగలి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు ఈ చంద్రాలోకాన్ని ముద్రించి ప్రచురించినట్టున్నూ, రమారమి వందేళ్ళ మూలప్రతులకు సూరకవి పద్యాలు లేకపోగా శ్రీమాన్, పరవస్తు వేంకట రంగాచార్యులవారిచే, లుప్తభాగాన్ని పూర్తి చేయించినట్టున్నూ శ్రీ నిడదవోలువారు వ్రాసేరు. మంజువాణీ ప్రెస్సులో 1940లో ఇది పునర్ముద్రణ భాగాన్ని పొందింది. అనంతరము అక్కిరాజు ఉమాకాంతముగారి విపుల వ్యాఖ్యతో వావిళ్ళవారు దీనిని ప్రచురించేరు. సూరకవి రచనకు, వావిళ్ళవారి ప్రతినే ప్రామాణికముగా విజ్ఞులు స్వీకరిస్తున్నారు.

చీపురుపల్లిలో ఒక భాగమైన గుళివిందాడ అగ్రహారములో వెలసిన రామలింగేశ్వరునికి సూరకవి యీ గ్రంథాన్ని అంకితము యిస్తూ

'శ్రీరామచంద్ర పురకే
శీరసు రవికాంతరంగ శేఖర్ష ధరో
దీర మణి ఘటిత పదకా
శీరమణీలోల! రామలింగ! మహేశా!

బాలురకు నైన దెలియగా, గాళిదాసు
ముసురచించె చంద్రాలోకమును ద్రిలింగ
భాష జేసితి నీ కృప భవ్యముగను
దీని గరుణించి గైకొమ్ము దేవదేవ!

అని వ్రాసేడు. గుళివిందాడ అగ్రహారాన్ని అనాటివారు రామచంద్రపురము అని పిలిచేవారు. ఈపద్యాల్నిబట్టి చంద్రాలోకాన్ని కవి తన యిష్టదైవమైన రామలింగేశ్వరునికి అంకితము యిచ్చేడనిన్నీ, యీ గ్రంథాన్ని కాళిదాసు రచించేడనిన్నీ చదువరులకు అర్థమౌతుంది. కాని యీ రచన కాళిదాసకృతముకాదనిన్నీ, జయదేవ విరచితమనిన్నీ, ఉపపత్తులతో అక్కిరాజు ఉమాకాంతముగారు, పీఠికలో నిరూపించేరు. గీత గోవిందాన్ని రచించిన జయదేవుడున్నూ, ప్రసన్న రాఘవాన్ని రచించిన జయదేవుడున్నూ, విభిన్నవ్యక్తు లనిన్నీ ప్రసన్నరాఘవాన్ని రచించిన జయదేవుడున్నూ చంద్రాలోకాన్ని రచించిన జయదేవుడున్నూ ఒక్కరేననిన్నీ, అందుచేత చంద్రాలోకకర్త కాళిదాసు కాడనిన్నీ ఉమాకాంతముగారు సవివరంగా పీఠికలో ఉటంకించేరు. 1500-1548 మధ్యకాలములో మూలగ్రంథమైన చంద్రాలోకము రచించబడినదని వీరి అభిప్రాయము.

జయదేవుని చంద్రాలోకములోవున్న లక్షణ శ్లోకము, గుణనిరూపణము, అభిధ, మొదలైనవది, మయూఖములలోనూ, ఐదవ మయూఖములోని అర్థాలంకారాలను తీసుకొని, కొన్ని కొత్తవి చేర్చి అప్పయ్యదీక్షితులు వాటికి చక్కని వ్యాఖ్యానాన్ని వ్రాసేరు. ఈ రచనకే కువలయానందమనే పేరు వుంది. సూరకవి అప్పయ్యదీక్షితుని కువలయానందకారికలనే ఆంధ్రీకరించేడని ఉమాకాంతముగారు వ్రాసేరు. జయదేవ రచనలో లేనివిన్నీ, అప్పయ్య దీక్షితులు కొత్తగా చేర్చినవిన్నీ, కొన్నివిషయాలు సూరన్న తన అనువాదానికి ఆధారముగా

తీసుకున్నా డని కూడా ఉమాకాంతము గారు సోదాహరణముగా నిరూపించేరు. అదీగం రామారావుగారు ఈ అభిప్రాయములో ఏకీభవించలేదు. సూరన్న జయదేవ కృత చంద్రాలోకాన్నే అనుసరించి నట్టు వీరు వ్రాసేరు. సూరకవి విశేషోక్తిని విభావన అన్నాడనిన్నీ, కూటోక్తి, వివృతోక్తి మొదలైన అలంకారాల్ని సూరన్న విడిచిపెట్టే డనిన్నీ కూడా ఉమాకాంతముగారు వ్రాసేరు.

పరిమితజ్ఞుడైన మానవుని రచనలో, కొన్ని దోషాలు వుండడములో ఆశ్చర్యం లేదు. కాని యీ కవి అనువాదములో యథార్థంగా చూపిన స్వాతంత్ర్యము కూడా జనరంజకముగా వుంది ఉత్తరాలంకారానికి లక్ష్యముగా ఈ కవి

'ప్రశ్నోత్తరము లోకమైన కొద్దీ
శ్వరవాహన మనగ సరససుమ్మశ
ముగుచున్'

అని వ్రాసేడు. ఎద్దీశ్వరవాహనము? ఈశ్వరవాహన మేది? అనే ప్రశ్నకు ఎద్దీశ్వరవాహనము - ఎద్దు ఈశ్వరవాహనము అనేది ప్రత్యుత్తరము అవుతుంది. ప్రశ్నసమాధానము ఒకేమాదిరిగావుండే పద్ధతిలో ఈయనస్వతంత్రమైన ఉదాహరణ యిచ్చేరు. ఈవిషయముకూడా పీఠికలో ఉదాహరింపబడింది.

తెలుగులో కావ్యాలకున్న ప్రాచుర్యము శాస్త్రాలకు లేదు. ఆంధ్రములోకి అనువదింపబడిన శాస్త్రగ్రంథాలు చాలా పరిమితముగానే వున్నాయి. పండితకవి అయిన సూరన్న యీలోటును తీర్చడానికే, కావ్యాలంకారశాస్త్రానువాదాన్ని చేపట్టి సమర్థంగా నిర్వహించేడు. ఆయన రచనకు మచ్చుతునకలుగా వివిధ యోగపడడానికి సూరకవి, వివరించిన కొన్ని అలంకారాల్ని యిక్కడ ఉదాహరిస్తున్నాను.

విభావనాలంకారం

'కారణములేక కార్యంబు కలుగజెప్ప
నది విభావన మనగ ప్రఖ్యాతిగాంచు
దరుణిలాక్షారసానిషిక్తములుగాక
యరుణములు నీదు చరణంబు లన్నయట్లు'

లక్ష్యము లక్షణము సుబోధకాలుగా వుండే రీతిని ఒక గీత పద్యములో అలంకార విశేషాల్ని యిమిడ్చి చెప్పడములో కవిగొప్పతనము ఇమిడివుంది. లాక్షారసనిక్తాలు కాకుండానే తరుణి పాదాలు ఎఱ్ఱగావున్నాయి. కారణము లేకుండానే కార్యసిద్ధి అయింది అంటే సహజముగానే ఎఱ్ఱగావుండే తరుణిపాదాల సొగసును ఈ అలంకారము స్ఫురింప చేస్తుంది.

నిరుక్త్యలంకారం

'అధికయోగము వలన అన్యార్థ ఘటన
నామములకైనను నిరుక్తి నా నెసంగు
నీద్విజచరిత్రములచేత నే నెఱిగెద
నీవు దోషాకరుండవు నిజ మనంగ'

'దోష' శబ్దానికి రాత్రి అని అర్థం. దోషాకరుడు అంటే రాత్రినిచేయువాడు చంద్రుడు అని అర్థం. కాని పరిస్థితులకు అనువుగా ఉండే వ్యుత్పత్తివలన ఒక నామానికి అన్యార్థం కల్పిస్తే అది నిరుక్త్యలంకారం అవుతుంది ప్రస్తుతము చంద్రుడు దోషములకు ఆకరుడనిన్నీ, అందుచేతనే చంద్రుణ్ణి దోషాకరు డంటారనిన్నీ విరహ వేదనతో పరితపిస్తున్న కామిని కల్పించింది. ఈమె దోషాకరశబ్దానికి అన్యార్థాన్ని కల్పించింది

ఇదే నిరుక్త్యలంకారములో వున్న మజా -

'సమాసోక్తి' అలంకారం

ప్రస్తుతంబు వచింప నప్రస్తుతంబు
దోచెనేని సమాసోక్తి యేచు గృతుల
ముద్దుగా నిరుడి నీ యైంద్రీముఖము జూడ
రక్తుడగుచు నిశిథినీ రమణు డవగ'

చంద్రోదయవర్ణనకు సంబంధించిన దీపద్యం. నిశిథినీ రమణుడైన చంద్రుడు 'ఐంద్రి' (తూర్పు) ముఖాన్ని చుంబిస్తున్నా డనేది పద్యంవల్ల వ్యక్తమయ్యే అర్థం. కాని ఐంద్రీముఖం అనగానే యింద్రసంబంధమైన పరకాంతముఖం అనే భావము స్ఫురిస్తుంది. చంద్రోదయ వర్ణనకు సంబంధించిన యీపద్యము వల్ల పరకాంతాసక్తుని వృత్తాంతము స్ఫురిస్తుంది' ప్రస్తుత వర్ణనీయ విషయము కంటె అప్రస్తుత విషయానికే ప్రాధాన్యముగల యీ అలంకారాన్ని సమాసోక్తి అంటారు.

ఈవిధముగానే పర్యాయోక్తి, అసంగత్యలంకారము, అన్యోన్యాలంకారము మొదలైన వాటిని సూరకవి, గీతము, కందము, ఆటవెలది మొదలైన చిన్న పద్యాలలో చాలా సుబోధకంగా వివరించేడు.

నేటి వ్యావహారిక భాషలో వస్తున్న సృజనాత్మక రచనలలో కూడా ఉపమ, రూపకము, స్వభావోక్తి మొదలైన అలంకారాలు చోటుచేసుకోకతప్పలేదు. సూరకవి తెనిగించిన చంద్రాలోకాన్ని యిక్కడ ఒకసారి పరిశీలిస్తే దానిలో వుండే అలంకారాల్ని వారి రచనలలో యథార్థంగా ఉపయోగించుకుని కావ్యకళను పెంపొందించుకోవచ్చును. కావ్యానికి తీరుదిద్ది మెరుగుపెట్టేది అలంకారమే అన్న విషయము సర్వజనవిదితమే. ఏ కావ్య సంతోషముగిపిన యీ అలంకార శాస్త్రము కొరకు సూరకవి గద్యలో

'ఇది శ్రీమదశేష మనీషి హృదయంగమ మృదుపద నీరంధ్ర శుద్ధాంధ్ర రామాయణ ఘటనా వైదుషీధురంధ రాదితము బాలభాస్కర కవితాసాధక

నటేశం (నిరుద్యోగోపన్యాసం) స్కెచ్

— శ్రీ పడాల రామకృష్ణారెడ్డి, ఎం. ఏ.,

నా ప్రియమైన ప్రజలారా! నమస్కారం.

ఈ నాడు నిరుద్యోగ సమస్యతో నిజంగా బాధపడుతున్నది విద్యార్థులు. ఎందుకంటారా? పరీక్షల్లో ఘట్టఘోరం దగ్గరనుంచీ ప్రతీక్లాస్‌కీ యిదివిక్స్‌పెక్టెడ్ అయిపోయె. ప్రతి సంవత్సరం అన్నరు ప్రిపేరు చేసుకోవడం, బట్టీ పట్టడం పెద్ద సమస్యయిపోతోంది (వినుట నభినయించి) ఏమంటున్నారు? ఒకసారి వ్రాపేసుకుని బట్టీ పట్టేస్తే యిక అన్ని సంవత్సరాలూ అదే వ్రాయొచ్చు గదా అంటున్నారా? బలే వారండి — నిరుడుది యీ యేటి దాకా జ్ఞాపకం ఉంచుకోవడమంటే మాటలటండి! అయినా ఆ లేపాలే చిరువయస్సులో యిలాంటి దుర్భర సమస్యల్లో విద్యార్థుల్ని బుర్రపెట్టు మనడం విద్యాశాఖాధికారుల దారుణ నిరంకుశ చర్య అంటాను. అందుకే విద్యార్థులంతా దీనిమీద ఒక ఏజిటేషను లేవదియ్యాలి. కొట్టెయ్యకండయ్యా చప్పట్లూ–ఇప్పుడే మొదలెస్తే ఉపన్యాసకుడుగా నాకురుపేం కాను! .. ఆహా! ... అభినందనలా! ధన్యవాదాలు.

ఇక పోతే యీ సమస్యతో బాధపడే రెండవవాడు రాజకీయవేత్త (వినుట నభినయించి) ఆయన కేమయ్యా! ఆయన బంధుమిత్రు లందరికీ ఉత్తరాయణం తోనో, దక్షిణాయనంతోనో యిట్టే వచ్చేస్తాయి గదా అంటారా? అది కాదయ్య బాబూ నే చెప్పేది – ఎన్నికల్లో యీ నిరుద్యోగంమీద గొంతు పగిలేలా బల్లగుద్ది అరిస్తేగాని ఓట్లు పడవు గదా! అలాఎందుకంటారా? ఈ దేశంలో నిరుద్యోగుల ఓట్లే ఎక్కువ గనుక. అలా అరిచేటప్పుడు గొంతుకు నొప్పెడు తుంది – బల్ల గుద్దినప్పుడు చేతికి దెబ్బ తగులుతుంది – ఓడిపోతే నిరుద్యోగం తనకే ఎదురౌతుంది ఇదీ అతని అవస్థ.

సరే ఇక అసలు సంగతికొస్తే యీ సమస్యతో అచ్చంగా బాధపడేది అసలు సిసలు నిరుద్యోగి. ఇప్పుడే సమస్య అర్జంటుగా పెద్దదైకూర్చుంది ప్రపంచమంతా. దీనికి కారణం జనాభా పెరిగిపోవడం అంటున్నారు పెద్దవాళ్ళు – నిజమేమరి. భారతదేశంలో నిమిషానికి నలుగురు పుడుతున్నారుట. అంటే గంటకు 240– రోజుకు ఆరువేలు – నెలకు రెండులక్షలు. సంవత్సరానికి ఇరవై నాలుగు లక్షలు ము పూర్వంలా చావుల్లేవుకదా! భాగ్యం సరిగ్గా మందులూ మాకులూ లేక రోగాల్తో రొష్టుల్తో పసితనంలో శిశువులుగానే చాలమంది చచ్చిపోయేవారు. అప్పైన రాజులు ఒకరిపై ఒకరు యుద్ధాలూ, దండయాత్రలూ చేసుకుని చాలమందిని చంపేవారు. (వినుట నభినయించి) ఏమిటి! ఇప్పుడు మాత్రం వరకట్నాలు వస్తైరాలతో చాలమంది ఉరి పోసుకుని చచ్చిపోవడంలేదా అంటారా? ఆదంతండీ సముద్రంలో కాకి రెట్ట, సైన్సు డెవలప్ అయిపోయి మరణాలు తగ్గిపోయాయి. ఇప్పుడు ఇండియన్ ఏవరేజి ఎంతో తెలుసా? 20 నుంచి 50కి ఎదిగిపోయింది. ఈ అభివృద్ధిని చూసి సంతోషిద్దామా నిరుద్యోగ సమస్య చూసి విచారిద్దామా?

నాకు ముందు మాటాడిన వెంకటేశంగారు చెప్పిన పాయింటు ఎన్నో వేల మంది ఇంజనీర్లూ డాక్టర్లూ నిరుద్యోగులుగా ఉండిపోతున్నారని దీని కోసం మనం అంతగా ఆలోచించవలసిన పని లేదేమో అనుకుంటున్నాను. ఎందుకంటే యీనాళ్ళలో అవిరెండూ చదివేవాళ్ళు డెఫినెట్‌గా శ్రీమంతుల పిల్లలే అయ్యుంటారు కోట్లు డొనేషన్లు, కోల్డుఫీజులూ కట్టగల స్తోమతు పేదవాడి కెక్కడుంటుంది? ఆ పెద్దవాళ్ళ పిల్లలు చదవడంలో కూడా మొదటి 'ఎయిమ్ కట్నం, రెండవది ఉద్యోగం. పాస్ కాగానే ... లేదా .. చదువుకుండగానే పెద్ద కట్నంతో పెళ్ళి ఎలాగా అయిపోతుంది. ఉద్యోగం లేకున్నా కొంపేం మునిగి పోదు

ఇక మనం ఆలోచించవలసింది నిరుపేదలతో నిరుద్యోగ సమస్య ఎలాగా అనేదిమాత్రమే. నేనో ఫోటో నూ జోలి టరరి రాజకీయ నాయకుణ్ణి అడిగా–రష్యాలో చైనాలో పరిస్థితి ఏమిటి అని – ఆయన శ్రీశ్రీ గారి గీతం ఒప్పగించాడు. 'ఎముకలు కుళ్ళిన వయస్సు మళ్ళిన సోమరులారా చావండి' అని. ఇది తలుచుకుంటే నాకు ఒక సంగతి గుర్తొస్తోంది. మొన్న సంక్రాంతి పండుగ నాడు మావూరు ఓ పోలీ సాచ్చాము లాటరీ దోస్తు

సరస కవిత్వ వైభవ సౌజన్య నిధాన నూరయాభి ధాన ప్రణీతంబైన చంద్రాలోకంబునందు సర్వంబు నే కావ్యాసము' అని వుంది. ఈ గద్యవల్ల మొట్ట మొదట శుద్ధాంధ్ర రామాయణాన్ని రచించిన నూరకవి పితృదేవులైన భాలభాస్కరుని ప్రతిభ, సౌజన్య నిధానుడున్నూ సరస కవిత్వ వైభవోపేతుడున్నూ, అయిననూర కవి సాహిత్య సౌష్ఠవము; లోకానికి వెల్లడౌతాయి.

స్వస్తి

....

కటూ. 50 ఏళ్ళు దాటిన ముసలాళ్ళనీ, పోమరి పోతుల్ని పట్టుకొని నిలువులోతు గొయ్యి తీసి కప్పెట్టెయ్య మని గవర్న మెంటు తనకి పంపించేరనీ, ఆర్డినెన్సుతో ఆర్డరయిపోయిందనీ అన్నాడు. మన దేశంలో ఆహార సమస్యను యిలా పరిష్కరిస్తున్నారు కాబోలు. అనుకున్నాను. కానీ యిన్ని చెప్పి ఆ పోలీసు జోలి చాపి బియ్యం వెయ్యమంటుంటే అప్పు డర్థమయింది అతను కపటి వేషగాడని, ఈదేశంలో అడుక్కుతినడమంత సుఖమైన ఉద్యోగం మరొకటిలేదు పుల్లిస్తరాకు దగ్గర ఎంగిలి మెతుకుల కోసం కుక్కలతో పోరాడుతున్న మనిషిని చూస్తే నాకుచాల జాలీ, విచారం కలుగుతాయి కాని మొన్న నెవరో చెప్పారు అది వాడికి వ్యాపారమట - అవి తిరిగి అమ్ముకుంటాడంట యింకా పేదోళ్ళకి. పోనీ లెండి ఏదో నిరుద్యోగ సమస్య నివారణం.

ఇకమరొకటి - నిరుద్యోగులంటే ఒక్క చదువుకున్న వాళ్ళలో నిరుద్యోగులేనా, చదువుకోని వాళ్ళల్లో నిరుద్యోగం గురించి మీరు మాట్లాడరేం అని మీరడగవచ్చు. వాళ్ళకి కూడా కేలాది పదవులు క్రియేట్ కాబడ్డాయిగా ఎలక్టెడ్ పదవులూ, నామినేటెడ్ పదవులూ. కోరినంత జీతాలతో కొలెదు అధికారాలతో! మరివానిలో కూడా విద్యావంతులు లేరా అంటే అది విద్యావంతులు చేస్తున్న దురాక్రమణ అంటా. పాపం వాళ్ళని అమాయకుల్ని చేసి యీ ఎడ్యుకేటెడ్ వాళ్లు వాళ్ళ పోస్టుల్ని దోచుకుంటున్నారు. అందుకే వాళ్ళకి హండ్రెడ్ పెర్సెంట్ రిజర్వేషను చట్టపరంగా ఏర్పాటు చేసి వాళ్ళహక్కుల్ని రక్షించా అంటాను.

ఇంకొకటేమిటంటే ఇంజనీర్లు, కంట్రాక్టర్లూ కలిసిపోయి నిర్మిస్తున్న కట్టడాలు. ఆ మధ్య ఏదో పేపర్లో చదివాను - ఎక్కడో ఓ డాం కట్టేరట - మంత్రిగారు ప్రారంభోత్సవం చేసి నీళ్ళొదిలారట. ఆ నీళ్ళతో పాటు డాం కూడా కొట్టుకు పోయిందట. ఇలా వెంటనే కూలిపోయేలా కట్టడంలో కూడా ఓ పరమార్థం యిమిడి వుందన్నాడో ఫ్రెండు. ఏమిటంటే దీని మీద విచారణకు ఓ పదిమందితో కమిటీ వేస్తారట. వాళ్ళు రెండు మూడేళ్ళపాటు విచారణ చేస్తారట. అంటే రెండు మూడేళ్ళపాటు వాళ్ళకి ఉద్యోగం కల్పించబడింది ఈ కంట్రాక్టర్ల పుణ్యమా అని.

ఇక చివరగా 'నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతిచ్చాను' అన్నట్లుగా యీ నిరుద్యోగ సమస్యా నిర్మూలనానికి నేను కూడా కొన్ని సూచనలు చేస్తున్నాను.

ఒకటి - మనదేశంలో వెంటనే జాతి మత కుల ప్రాంతీయ తత్వాలు రెచ్చగొట్టుకొని మనలో కొంతమందిని చంపేసుకుంటే మిగిలినవాళ్ళు యీ వనరులతో హాయిగా బ్రతకొచ్చు. ఈ పని ఆల్ రెడీ ప్రారంభమయిందనుకోండి. పంజాబు, ఢిల్లీ మొదలైనచోట్ల ఉగ్రవాదులతో.

రెండు - ఇతరదేశాలతో అర్జెంటుగా యుద్ధం ఒప్పేసుకుంటే . అట్టే వద్దు లెండి మనుషులతో పాటు మన మట్టి కూడా బూడిదయిపోయే ప్రమాదముందట న్యూక్లియార్ బాంబు దెబ్బలకి. కాబట్టి మన దేశంలో మునిసిపాలిటీ వాళ్ళు వీధుల తుడుపులు, డ్రయినుల తుడుపులు, పాయిఖానా తుడుపులు, ఒక నెలపాటు మానిపించేస్తే అంటు వ్యాధులు వెంటనే సోకి చాలామంది చచ్చిపోయే అవకాశముంటుంది. లేదా ఫ్యాక్టరీల వాళ్ళని గాస్ లీకేజీ ఎంకరేజ్ చేసినా చాలు.

మూడు - రైలు పట్టాలు వగైరాలు తప్పించి రైళ్ళు పడిపోయేట్లు చేస్తే కొంత జనాన్ని తగ్గించుకోవచ్చు, లేదా పశువుల్లాగ మనంకూడా గడ్డి, ఆకులు, అలములు తినడం అలవాటు చేసుకోవాలి. గడ్డి తినడానికి మనవాళ్ళెప్పుడో అలవాటు పడ్డారనుకోండి. చాలా మంది గడ్డితినే పెద్దవాళ్ళయ్యారు. ఈమధ్య ఒకాయన పశువులకు గడ్డి దొరకడం లేదంటే మనుషులు గడ్డి తినడం ఎక్కువైపోయి అన్నారు.

నాలుగు - ఉద్యోగం పురుష లక్షణం అన్నారు గనుక ఆడవాళ్ళు మామూలుగా ఉద్యోగాలు మానేసి వంటగదుల్లోకి పోయి వంట చెయ్యాలి. మగవాళ్ళు మాత్రమే ఉద్యోగం చెయ్యాలి (విసుట నభినయించి.) సోదరీమణులారా? ఆగండాగండి. రాళ్ళు విసరకండి. రాజీ మార్గంగా నాబుర్రకో బ్రహ్మాండమైన అయిడియా వచ్చింది. దేశంలో నిరుద్యోగిగా ఎవరూ మిగలకుండా ఉండాలంటే ఇప్పుడున్నట్లు రిటైర్ మెంటు వయస్సు ఏభై ఎనిమిదా, ఏభై అయిదా అనికాకుండా అయిదేళ్ళు సర్వీసు పూర్తిచేసిన ప్రతివాళ్ళని రిటైర్ చేసేస్తే పదేళ్ళలో నిరుద్యోగ సమస్యపరిష్కారం చేసెయ్యొచ్చు. ఎలా ఉందంటారు. నా అయిడియా? (విసుట నభినయించి) నోబుల్ ప్రయిజుకు రికమండ్ చెయ్యొచ్చంటారా? థాంక్యూ, థాంక్యూ ... ఇక సెలవా మరి నమస్తే.

—...—

భీమన్న కవిత్వం - రసాద్వైతం

శ్రీ కొండపల్లి సుదర్శనరాజు, ఎం. ఏ.,

డాక్టర్. బోయి భీమన్నగారి సాహిత్యాన్ని పరిశీలిస్తే, అందు ప్రధానముగా రెండు సిద్ధాంతాలు కన్పిస్తాయి ఒకటి రసాద్వైతము, రెండు శివసోషలిజము. తమ కవితా శకటానికి వీటిని జోడు గుఱ్ఱాలుగా పూన్చి తెలుగు సాహితీ వీథుల్లో జైత్రయాత్ర చేశారు. రసాద్వైతము వీరి సాహితీ సిద్ధాంతం అయితే, శివసోషలిజం వీరి రాజకీయ సిద్ధాంతం ఈ రెంటినీ సాహిత్యము ద్వారానే ప్రతిపాదించారు.

వీరి సిద్ధాంతాల్లో మొదటిదైన రసాద్వైతం, ఆధ్యాత్మిక సిద్ధాంతానికి పెట్టుకున్న పేరు. 'అహం బ్రహ్మాస్మి' అంటే దేవుడికి, జీవుడికి, భేదం లేకపోవడము. జీవుడు దేవుడిలో లయమై పోతాడనే విషయాన్ని చెప్పేదే అద్వైతం. ఒక్క రసం ద్వారానే ఈ అద్వైతాన్ని సాధించవచ్చని భీమన్న సిద్ధాంతం ఎటువంటి స్వార్థంగాని, ప్రయోజనముగాని లేకుండా పురుషుని స్త్రీయో, స్త్రీని పురుషుడో గాఢంగా ప్రేమించుకుని, నిష్కల్మషంగా ఆత్మార్పణ చేసుకుంటే అదే రసాద్వైతం. 'ఆరాధన మానవ స్వభావం అయినప్పుడు ఆరాధించుకోండి రాతినో సమాధినో కాక మీ భార్యనో, భర్తనో, నెచ్చెలినో ఆరాధించుకోండి. అదే రసాద్వైతం. మీ జీవితములోనే అది మీకు ఆనందాన్ని రుచిచూపుతుంది' అని తమ సిద్ధాంతాన్ని గూర్చి వివరించారు భీమన్న.

అది అంతాలు శాశ్వతంగా ఉండవు. ఆది ఒకప్పటి అంతంగానూ, అంతము ఒకప్పటికి ఆదిగానూ, మారనట్లే ద్వైతం అద్వైతముగా, అద్వైతము ద్వైతంగా మారుతూ తిరిగే ఈ అనంత చేతనా చక్రమే రసాద్వైతము అంటారు వీరు.

ప్రపంచము తనను ప్రేమించినా ప్రేమించక పోయినా తాను మాత్రము అందమైన అణువణువునూ ఆత్మీయంగా చూడగలగడము కాబట్టి రసాద్వైతానికి అందము ఆలంబనము, అనురాగము ఆస్వాదము, ఆనందము పరమావధి. అందుకే వీరి రసాద్వైతాన్ని గూర్చి వివరిస్తూ '‘ప్రకృతి పురుషుల సంయోగమే సృష్టికి మూలకారణంగా సంభావించిన సాంఖ్య తత్వమే భీమన్నగారి గుండెలో సరికొత్త రూపుదిద్దుకొని రసాద్వైతమై రవళించింది' అని అన్నారు. డాక్టర్ జి. చెన్నకేశవ రెడ్డిగారు.

భీమన్నగారు నవరసాల్లో శృంగారరసానికే మిక్కిలి ప్రాధాన్యాన్నిస్తారు. అందు వీరు శృంగార రసాన్నే పరిపూర్ణరసంగా భావించి,దానికి మూలమైన ప్రణయాన్ని, సాహిత్యములో ప్రతిబింబింపజేస్తూ కుప్పలు తెప్పలుగా రచనలు గావించారు. ఇంచుమించు వీరి అన్ని రచనల్లోనూ, వీరి తాత్త్విక సిద్ధాంతమైన రసాద్వైతము అంతర్వాహినిగా గోచరిస్తూ ఉంటుంది. ఇక్కడ తమ కవిత్వము ద్వారా ప్రతిపాదించి, పరిపోషించిన రసాద్వైతాన్ని గూర్చి సోపపత్తికముగా పరిశీలిద్దాం.

ప్రణయ కవిత్వానికి పరాకాష్ఠగా నిలిచిన వీరి 'బొమ్మ' కావ్యము వీరి రసాద్వైతసిద్ధాంతాన్ని ప్రబోధిస్తుంది. ప్రకృతి ప్రియురాలిగా, పరబ్రహ్మయే పురుషుడిగా . వారి కలయికనే రసాద్వైతముగా ప్రతిపాదించే భీమన్నగారు ఈ కావ్యాన్ని దానికి లక్ష్యప్రాయముగా వ్రాశారు.

'బొమ్మ' కావ్య కథను పీఠికలో వివరించడము జరిగింది. బొమ్మ అంటే ఫోటో. ఇందులో నాయికా, నాయకులు ఎంతగానో ప్రేమించుకుంటారు కాని పరస్పరం తమ ప్రేమను వెల్లడించుకోరు ఒకరోజు నాయకుడు నాయిక ఫోటో అడిగి తీసుకుని ఆనాటి ఆ బొమ్మను ఆరాధిస్తాడు. నాయికకు చెప్పుకోలేని తన ప్రేమను ఆ బొమ్మకు చెప్పుకుంటాడు. ఈ ఆరాధనలో సౌందర్యారాధకుడుగా, కవిగా పరిణతి చెందుతాడు బొమ్మను పూజల్లో, పూవుల్లో, రంగుల్లో రుతువుల్లో వీచీలో, నాదములో, వేదములో దర్శిస్తాడు.

నాయకుడు తన భావాల్ని ఆమెతో వ్యక్తీకరించి, ఆమెను పొందలేక పోయినందుకు-

'నిను తెచ్చుకోలేక
నీ బొమ్మ తెచ్చుకొని
పూజలో నెలకొల్పి
పూజారి నైనాను'

అని చింతిస్తూ, ఆమె లభించనందుకు నిరాశ చెందక, ఆశపోనివ్వక

ఆరాధకుడ నేను
ఆశపోనివ్వనే
హాలాహలము మ్రింగి
అమృతమ్ము పంచెదను
విశ్వాలు పెకలింతును
నీ కొరకు
విశ్వాలు పులకింతును

అని అంటూ ఆ బొమ్మ ఆరాధనలోనే సంతృప్తుడవుతాడు.

ఈ ప్రణయ కావ్యములో రసాద్వైత సిద్ధాంతము ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. రాయికాని రాతిని నాతిగా మార్చిన రామచంద్రునికంటే కటిక రాతిని కను.

ప్రేయసీ మూర్తిగా మలచిన శిల్పిని గొంతెత్తి కొనియాడుతాడు. శిల్పి చెక్కిన బొమ్మ కవిచేతిలో కావ్యము అవుతుంది. ఒకప్పుడామె అష్టాంగసుందరిగా గోచరిస్తుంది. మరోక్షణములో ఆనందషోడశిగా భాసిస్తుంది. ఈవిధముగా వియోగ వేదనలోని మాధుర్యాన్ని ఆవిష్కరింపజేశారు భీమన్న.

వీరి 'రాగవైశాఖి' కూడా రాగాద్వైతాన్ని నింపుకున్న రసరమ్య ప్రణయ కావ్యము. శ్రావణము నుంచి వైశాఖము వరకు గల పదిపూర్ణిమల్ని పది అధ్యాయాలుగా విభజించి వ్రాసిన సంపూర్ణ ప్రణయ సంబంధి రచన.

ప్రేయసీ, ప్రియుడు వ్రాసుకున్న ప్రేమలేఖల్ని కావ్యరూపంగా పొందుపర్చడము ఇందలి ప్రత్యేకత. ప్రేమికులిద్దరూ వేరు వేరు కులాలకు చెంది ఉండడం వల్ల సామాజిక వ్యతిరేకత, పెద్దవారి అవరోధాలు, ఇరుగు పొరుగు వారి సూటిపోటి మాటలు తట్టుకోవలసివచ్చింది. అయినా ఈ అవరోధాలన్నింటినీ అధిగమించి ప్రేమించుకోవడము, ఆ ప్రేమను ఉత్తరాలద్వారా తెలియజేసుకోవడము ఈ ప్రణయ కావ్య కథావస్తువు.

నాయకుడు రాగవైశాఖి మధుర మూర్తి. అమృతమూర్తి, దివ్యమూర్తి ప్రణయమూర్తి. అందుకే

'దర్శించనీ నన్ను-నీ నగ్నాత్మను
స్పృశించనీ నీ రాగాత్మను
అనుభవించనీ రసాత్మను'

అంటూ హృదయాంతరాళము అధిగమించి ఘోషిస్తాడు ప్రియుడు.

ప్రేమ, ఆరాధన, శృంగారభావనా తత్పరత, పరమ తాత్త్విక చింతన మధ్య మధ్యపద్యాల్లో రసాద్వైతధారంగా భాసిస్తుం దీకావ్యం

మధువయస్సుల నిండ మధుమనస్సులు
నిండ
మధుజీవితానంద, మధుపాత్రలో నిండ
రాగమధువై సదా రమి 'యింతుమే చెలీ!
నిత్యమధులోకాలు నిర్మింతుమే చెలీ!

అంటూ మధురంగా ఈ కావ్యాన్ని ముగించారు.

ఈ సమాజం మతం పేరుతో, కులం పేరుతో, ఆచారము పేరుతో వీరికి కలిగించిన అవరోధాల్ని తొలగనీడలుగా, వెన్నెల పొదరిళ్ళుగా మార్చుకున్నారు. అందుకే ప్రేమకు జీవం పోసిన జంటగా చిత్రించబడి, నిష్కల్మషమైన ప్రణయముగా వర్ణించబడి రసాద్వైతాన్ని ప్రబోధించేదిగా ఉంది. ఈ 'రాగ వైశాఖి' ఇంతటి విశిష్టకావ్యము కాబట్టే డాక్టర్. అరిపిరాల విశ్వంగారుదీన్ని గూర్చి వర్ణిస్తూ 'ప్రణయవేదము ఈ కావ్యము' అని అన్నారు.

వీరి 'రాఖీలు' కూడా ఇదే దృక్పథములో వ్రాయబడిన కావ్యము. ఇది కథ గాదు. వివిధ గేయ ఖండికల సమ్మేళనం ఈ కావ్యము.ఇందులో కథలేకపోయినా ప్రేయసీ, ప్రియుడు తొలికలయిక నుండి ఆహారము, విహారము, దుఃఖము, దేశసేవ, యాత్రావిధి, నిర్బంధము, బాధ, శృంగారము లాంటి విభిన్నమైయిన మలుపుల గుండా గమ్యము చేరుకునే క్రమము కనిపిస్తుంది. ఈకావ్యానికి వీరు పొందుపర్చిన ధ్యేయపీఠికలోనే రసాద్వైత సిద్ధాంతము మొట్టమొదటిసారిగా చర్చించబడింది.

నా ఎదుట నీవు నీ యెదుట నేను
రతిమన్మథులము రవిచంద్రములము
నా కౌగిట నీవు నీ కౌగిట నేను
కంటికి రెప్పలము-కాము పూర్ణిమలము.

ప్రేయసీ, ప్రియుల అనుబంధాన్ని అత్యంత మధురంగా వ్యక్తీకరించారు.

ప్రకృతిని ప్రియురాలిగా భావించి, తాను ప్రియుడుగా మారే కవిగారి 'అనాది కాసనుండి అనంత తత్వములోకి' అనే కావ్యసంపుటికూడా రసప్రధానమయిందే, ఇందలి ప్రేయసికి, శ్రావణి, శరత్ప్రభ, ఫాల్గుణి, వైశాఖి మొదలైన చక్కటిపేర్లు పెట్టారు. ప్రేయసి ప్రేమ మూర్తి. ప్రేమనుండి తొలగించినచో ఆమెలేదు. ఆమెకు కవికి అవినాభావ సంబంధము. ఆమెనుండి తొలగించినచో అతడు లేడు. ఆమె అతని పూజా జ్యోతి అయితే, అతని ప్రణయకవిత్వ కోకిలకి ఆమె వసంతశోభ. ఆమె శార్వరీ సౌందర్య జ్యోత్స్నలో అతడు జాబిల్లి. అందుకే అంతరించేటప్పుడు,వికసించేటప్పుడు ఆమెనే స్మరిస్తాడు.

'నిన్ను స్మరిస్తూ అంకురించాను నేను
నిన్ను ప్రేమిస్తూ వికసించాను నేను
నిన్ను అనుభవిస్తూ ఫలించాను నేను
నిన్ను పూజిస్తూ తరించాను నేను'

ప్రణయ కవిత్వానికి ప్రాణంపోసి, రసాద్వైతానికి రూపకల్పన చేసిన భీమన్న గారు అభినందనీయులు. సృష్టికి మూలమైన ప్రణయాన్ని ఆలంబనముగా తీసుకుని రచించిన కావ్యాల్లో సందర్భానుసారంగా తమ రసాద్వైత సిద్ధాంతాన్ని రంగరించి ఆయాకావ్యాన్ని సాహితీ జగత్తులో రసగుళికలుగా తీర్చిదిద్దారు.

ఆచార్య ఎం. కులశేఖరరావుగారి

"హరివిల్లు - ఒక సమాలోచన"

—శ్రీ కందాళ వేంకటనరసింహాచార్య (ఎం. ఏ.)

పూదోట యందలి రంగురంగుల కుసుమ సమూహములు మనకు ఆహ్లాదాన్ని కలిగించునట్లు, ఈ హరివిల్లు కవితా సంకలనంలోని కవితా కన్యకలు పలురకముల ఛందస్సులను అలంకరించుకొని, మన మనోమందిరమున నర్తించును. ఆచార్య ఎం. కులశేఖరరావుగారు తెలుగు ప్రొఫెసర్, (ఉస్మానియా విశ్వవిద్యాలయము) వారి సాహితీ బంధువులు శ్రీ ఎర్రంరెడ్డి బాలకృష్ణారెడ్డిగారి ధర్మపత్ని శ్రీమతి రంగనాయకమ్మగారి స్మృతికి చిహ్నంగా ఈకృతి సమర్పించ బడినది.

హరివిల్లులోని కవితలు శ్రీరావుగారు కావాలని ఒకచోట కూర్చుండి వ్రాసినవి కావు. వీరు ఆచార్యులుగా పని చేయుచున్నారు. కావున విద్యార్థులను జానపద, సాంస్కృతిక, విద్యా, వినోదాది అంశముల పరిశీలన నిమిత్తమై వివిధ ప్రదేశములకు తీసుకొని పోవుట పరిపాటి. అలా విద్యార్థులను తీసుకుని వెళ్ళినప్పుడు కాని, వారు స్వయంగాం యాత్రలు చేసినప్పుడు కాని, ఆయా ప్రదేశములలోవారుచూచిన దృశ్యములకు, అదృశ్యములు చూచుట వలన వారి మనస్సులో కలిగిన భావోద్వేగమునకు, వారిచ్చిన అక్షర రూపమే ఈ హరివిల్లు కవితాసంకలనం.

హరివిల్లునకు ముందు మాటగా, ఒక చిన్నమాట వ్రాస్తూ ఆచార్య నాయని కృష్ణకుమారిగారు (తెలుగు శాఖాధ్యక్షులు - ఉస్మానియా) 'అలతి అలతి పలుకులతో, ఒక్క సరళభావాన్ని చెప్పదలుచుకుంటే, అది కులశేఖరరావుగారి కలం నుండి అందంగా వెలువడుతుంది.

కన్న జాజి పరిమళించి
ఎన్నిరోజు లాయెనో
చిన్ని చిలుక పలికి పలికి
ఎన్ని ఏళ్ళు గడిచెనో

అన్న మాత్రా ఛందస్సు నడక అప్పారావుగారిని తలపిస్తూ ఉంది - ఈ కవి కలానికి తెలుగు మాటలు బాగా నప్పాయి' అని వారి అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు.

అన్ని ప్రదేశములను దర్శించుట అందరికీ అలవికాని పని, కాని 'హరివిల్లు' ను ఒక్కసారి దర్శించినట్లయితే, ఆయా ప్రదేశములను మనము దర్శించు చున్నట్లు అనుభూతి కలుగును. అందుకొరకు కొన్ని కవితా ఖండికల పరిశీలించిన పైవిషయము సుస్పష్ట మగును.

'విద్య లన్నియు నీవల్ల వెలుగు నమ్మ
లలిత కళలకు నీవెగా రాణి! వాణి!'

అంటూ కృత్యాది యందు వాగ్దేవిని ప్రార్థించి, ప్రాచీన కావ్యాచార సంప్రదాయము స్ఫురణకు వచ్చునట్లు చేసారు.

'మేఘ మొక్కటి కానిపించి
మెరుపు చూపుచు పోయెనంట,
నీటి జల్లును చిలుకరించి
పాటపాడుచు సాగెనంట,'

'ఆవేదన' అనే కవితలో నేను మగత నిద్రలోను న్నానేమో, జ్ఞాపకము లేక పోయిందేమో, నన్ను మేఘము వెర్రివాడని నవ్విందేమో, నేను వెన్నెలను, చూడలేదని చిన్నబోయిందేమో,' అని కవిగారు తమ ఆవేదన్యమునకు వగచాడు.

'మామిళ్ళు చిగురించె, మల్లెలు విరిసె
జాములు పూచెను చంపకాల్ విచ్చె'

అంటూ దుంధుభి నామసంవత్సరం గమనమునకు స్వాగతం పలికారు. కాని ఆ ఉగాదినుండి వేసవి ప్రారంభమగును. కనుక,

'గ్రీష్మతాపము గడపలేము
ఉష్ణ బాధలు పొందలేము.
వేడి వేసవి యందుకూడను
శీతలమ్మే యిమ్ము స్వామి'

వేసవికాలంలో చల్లదనాన్ని చేకూర్చవయ్యా స్వామి అని ఆ పరాత్పరుని ప్రార్థించారు. ఇందు నిశితంగా పరిశీలిస్తే ఇంకో భావముకూడా గోచరిస్తుంది. ఏమిటంటే మానవులకు కలిగే ఆపదలను వేడి గాల్పులతో పోల్చుకున్నట్లయితే, ఆస్వామి యొక్క చల్లని చూపులు శీతల పవనములతో సమానము. కావున ఆపద సమయములోకూడా మాపై చల్లనిచూపు లను ప్రసరింప జేయవయ్యా అంటూ స్వామిని ప్రార్థించారు.

'విశాఖ విలాసము' అన్న కవితలో వారు ఆమండలములో తమ విద్యార్థులతో చూచిన వింతలను విశేషములను ఇలా మనకు అందిస్తున్నారు.

'వైశాఖ మాసపు యెండలోన
విశాఖ నగరము వచ్చినాను.
సొగసు లేమని చెప్పనగును!
పోయగాలే దాని సొత్తు'

అని చక్కని తెలుగునుడికారాన్ని ప్రయోగించారు. పోయగాలు మరే ప్రదేశానికి లేవేమో అన్నట్లు.

కృష్ణమార్యులు కంటి నిండ
విష్ణుమూర్తిని గాంచి నాడట!
చేసినాడట అక్షరచనలు
మానిపోరగ పాపజాలము'.

కృష్ణమాచార్యులు వచనైక రచనకు ఆద్యుడు సింహాచలమున్నై సింహాద్రినాథుని గూర్చి వచనములు వ్రాసినాడు. ఆ సింహాచలమును దర్శించిన సందర్భములో వ్రాసినది.

చెట్లు, చేమలు కావు, కావవి,
చేతు లెత్తిన శేష శేషు,
ఏమి అందము, ఏమి చందము
స్వామి మాటల కందునా అవి!

'శుభ్రగగనాంబరభూషణ కలితమైన శ్రీలు, అతిథులకు స్వాగతం ఇచ్చుట రాచమర్యాద. అలాగే కాశ్మీర దేశాన్ని కలవన్నె సోయగాలుకల, ఆదేవలోక నందన వనమే భూమి మీదకు దిగి వచ్చిందేమో అన్నట్లు భ్రాంతి కలిగించే అడవులోయలోని వృక్షాల కొమ్మలు, వచ్చేవారికి స్వాగతంపలుకుతున్న చేతుల వలె నున్నవని, ఆ అడవులోయ అందాన్ని వర్ణించుటకు మాటలు చాలవు అని అంటారు.

'చెంగలువ పోయి మాచితిమి' అంటూ కర్నాటక రాష్ట్రములోని లాలుబాగును పూలబాగే అనియు, రాజవీథుల రాగ రంజితముగా వర్ణించారు. 'బృందావనము కాదది చంద్రవనము', అంటూ బృందావనములో తమ విద్యార్థి బృందముతో వయస్తారతమ్యములు మరచి ఆడిన ఆటలు, పాడిన పాటలు వివరిస్తూ, బృందావనము ఆనందరసభరితము అని చెలవిచ్చారు?

'త్యాగధనులకు నీవె యాదర్శమూర్తి
వకమ ధైర్యము నీదయ, అమరకీర్తి!
కరుణాలావను బుద్ధదేవుల వచ్చె
బంధు రూపాన మము బ్రోవ! గాంధిదేవ!

అంటూ బాపూజీ దేశానికి చేసిన సేవను, 'స్వరాజ్యసముపార్జనలో వారి దృఢ నిశ్చలతను, ఐకమత్యము కాపాడుటకు పాటుపడిన తీరును వర్ణించారు. కాని నేడు మేము నీమాటలు లెక్క చేయము. ఎందుచేతనంటే మాకు స్వేచ్ఛ అధికము. అలాకష్టాలు అనుభవించి నాడు నీవు మాకోసం పాటుపడ్డ ధన్యజీవివి అని కొనియాడినారు.

'ప్రాచీనాంధ్ర వైభవము' అన్న శీర్షికలో విజయనగరము 'శ్రీశైలము' నాగార్జునకొండ మొదలగు దివ్య ప్రదేశములను రమణీయముగా వర్ణించారు. మచ్చునకు

'శ్రీశైలేశుని దర్శనోత్సవముతో
శ్రీ పార్వతీ సేవతో
కాశీ నాథుని స్వచ్ఛరూప శుభముల్
కారుణ్య వీక్షాళితో
ఆకాపాశము దెంచు తీర్థగమితో
ఆతోయ మందాడుచున్
శ్రీశైలంబున యాత్ర చేసితిమి, సు
శ్రీస్నేహ భావంబునన్.'

అన్న పద్యములో శ్రీశైలేశుని మహిమను, ఆ క్షేత్ర ప్రాశస్త్యమును గూర్చి హృద్యంగా వర్ణించారు.

విజయనగరు యొక్క వైభవమును అచ్చట ఆనాడుగల వింతల, విశేషముల కన్నులకు కట్టునట్లు వివరించారు. పంపా విరూపాక్షు బహుచిత్ర రూపముల, రాయలు నిర్మించిన శిల్పముల, అతని 'సభలోన వాట్యాల, అష్టదిగ్గజ కవులు రచియించిన కావ్యములను గూర్చి వివరించారు.

'సరస సంగీత నాట్యాల చర్చ చేయ వేదికై యుండె నానాడు విజయనగరు' అని అంటారు.

అలాగే ఆచార్య నాగార్జునుని. బుద్ధుని మత వైభవమును వర్ణించారు. కృష్ణమ్మను ఈవిధంగా, వర్ణిస్తూ,

'తల్లి కృష్ణమ్మ మెల్లగా తరగలెత్త
సరస సంగీత సాహిత్య వరుసలన్ని
విల్లసిల్లెను ప్రజలకు విందు సేయ
తెలుగు తల్లికి నిండుగా వెలుగు కలిగ.'

అని వర్ణించారు.

ఈ కావ్యమునకు మకుటాయమానమైనది ఋతుహారము. కాళిదాసు ఋతుసంహార మనే పేరు ఎన్నుకుంటే రావుగారు ఋతుహార మనే పేరును ఎన్నుకొన్నారు. ఈ రెండి అర్థంలో తేడా ఏమి లేదు. కాని ఇచ్చట హారము అంటే ఒక మనోహరమైన భావం ఏర్పడుతుంది. వసంతము, గ్రీష్మం, వర్షం, శరత్తు, హేమంతం, శిశిరం మొదలుగా గల ఋతువులతో కూడిన హారముకావున ప్రకృతికాంతకు కంఠాభరణముగా తోచును అందుచే ఋతుహారమనుటలో సామాచిత్యము ఎంతయో కలదు. 'స్థాలీపులాక న్యాయముగా ఈ ఋతు హారమును పరిశీలింతము.

వసంతము -

'ముద్దమందారాలు, మల్లెలు, కన్నెపిల్లల వంటి గులాబీలు వికసించటం' ఎర్రని చిగురాకు జొంపము లుద్భవించటం, పక్షుల కిలకిల రావాలు మిన్నుముట్టటం, ఇవన్నీ చూస్తూవుంటే,

'వచ్చె వాసంత ఋతువను భావమునను
నీవు వచ్చెడు వార్తయు నేడురాగ'

ప్రకృతి ఇలా రవళించడానికి కారణమేమిటి అంటే, వసంతఋతువు వస్తున్నట్లు తెలుపుతుంది. అని అన్నారు.

గ్రీష్మము -

వసంత ఋతువులో ఉండే శోభ గ్రీష్మములో మ్రగ్గిపోతుంది. ఎలాగంటే చల్లగాలులు అగ్నిలో పేల్చినట్లౌతాయి. సుమబాలలన్నీ కందిపోతాయి. కలకంఠ నాదాలు వినిపించవు. ప్రకృతియే వికటిస్తే పంటలు, కూలీలు, ఏమీ పని చేయవు అంటారు.

వర్షము.-

'అన్నిదిక్కుల నుండి తా స్తి చయమ్ములు
ఏకమై కదిలెనో ఏమొ నేడు'

అని అంటూ ఆకాశం అంధకారమౌతుంది. అలా అయినప్పటికీ మెరుపుల చేత ప్రకృతి శోభిస్తుందనియూ, మేఘములు వర్షించుటచేత ప్రకృతి కాంత పరవశించి ఆకుపచ్చకోక ధరియించి, మనస్సునకు ఆహ్లాదాన్నిచ్చి జీవకోటి క్షుద్బాధను తీరుస్తుందనియూ, నదీ నదములు పొంగి పొర్లుతాయనియూ ఎంతో రమ్యాతిరమ్యముగా వర్ణించారు.

శరత్తు.-

'జల్లు వెన్నెల కురియగా చంద్రఋతువు
వేగమై వచ్చె లోకమ్ము వెలుగుచుండ'

శరత్తు చంద్ర ఋతువు కావున ఈ ఋతువులో ప్రకృతి అంతయు జ్యోత్స్నచ్ఛాయే యేరులై పారుతుంది. ఉత్సవములు, పండుగలు, పిల్లల ఆటల పాటలతో నిండియుంటుంది.

హేమంతము –

హిమము కురిసెడు ఋతువడియేగుదెంచె అని అంటూ మంచు కురియుట, చలి, ఈ ఋతువుయొక్క ప్రత్యేకతలనియూ, పూవులు వికసించడం కాని, అవి పరిమళాన్ని వెదచల్లడం కాని, కమలాలు కను విందుచేయుడం కాని, లేదనియూ, ఉన్నివస్త్రములు అందరికీ అవసరమగుటచే వాటిధరలు ఆకాశాన్నంటాయనియూ, వేడివస్తువుల ఆవశ్యకతను గూర్చియూ వర్ణించారు.

శిశిరము –

'సంసార సుఖము అనుభవించిన తరువాత వనమునపోవు మనుజునివలె, సంపదలు కోల్పోయిన నగరమువలె, నాట్యముచేసి అలసిన పడతివలె, రసవిహీనమైన కావ్యమువలె,

ఋతువులైదును వెడలగా వెతను జెప్ప
శిశిర ఋతువిది వచ్చెను చివరగాను.

అని చెప్పిపోయిన ఈ ఋతువును గూర్చి చెప్తారు.

ఈఋతువులను ఏది ముందు ఏది వెనుక అని నిర్ణయించటంకూడా కష్టమే. ఎందువల్లనంటే ఋతువులు ఒక చక్రములోని ఆకులు తిరుగునట్లు ఒకదాని వెంట ఒకటి వస్తాయి. అయినా ఒకఋతువును గుర్తుగా తీసుకొని మిగతా వాటిని వరుసగా లెక్కించటం పరిపాటికాదా!

హరివిల్లునందు రావుగారు లోకోన్నత సత్యములను, వారు వివిధ ప్రదేశములు పర్యటించుట వలన కలిగిన పర్యటనానుభవమును జోడించి, అందందుగల వింతలను, విశేషములను, వారు స్వయముగ కాంచి, కన్నవాటిని ఊహించి, ఎంతో ఔచిత్యవంతముగా రచించారు. వైవిధ్యం కల అంశములు, వివిధములయిన ఛందస్సుల సమ్మేళనము. ఈ హరివిల్లు' కవితాసంకలనము ప్రత్యేకత.

)-(

వియోగవేదనాఖని - వేదుల కవితావని

—శ్రీ కాశ్యాల అమరేంద్ర, ఎం. ఏ.

భావకవితాధారను బలికించిన ఆధునికాంధ్రకవుల్లో శ్రీవేదుల సత్యనారాయణగారిని ప్రముఖంగా పేర్కొనవచ్చు. అనంత వేదనా స్రవంతిలో తన కవితా వెల్లువను కురిపించారు వేదులవారు. నిశితమైన భావాలను సైతం శక్తిమంతమైన పదజాలంతో కూర్చి సాహితీ లోకంపై వెదజల్లారు ఆర్ద్రహృదయానుభూతుల రసరమ్యరాగాలను పలికించారు. కనుకనే ఆయన గౌతమీ కోకిల అయ్యారు. శక్తిమంతమైన భావాలను అప్రయత్నంగా వెల్లువింపజేసిన ప్రఖ్యాత ఆంగ్లకవి పి బి షెల్లీ కవితాధోరణుల్ని పుణికిపుచ్చుకొని 'ఆంధ్రా షెల్లీ'గా కీర్తి గడించారు. దీపావళి, ముక్తఝరి అనే ఖండ కావ్యాలు వెలువరించారు.

పదాల పొందికలోనూ, భావమాధుర్యంలోనూ తన ఖండికలకు అద్భుతమైన రామణీయకతను రూపొందించారు వేదులవారు. కృష్ణశాస్త్రితో సమానమైన భావాడంబరతను ప్రదర్శించిన కవి వేదులవారే అనవచ్చు. ఇరువురూ ప్రేయసీ వలపుతలపుల ప్రణయామృతం కోసం అనుభవించిన విరహవేదనను కవిత్వంలో నిక్షిప్తం చేసినవారే. ప్రణయ తత్వాన్ని ప్రధానంగా ఆస్వాదించిన వేదులవారి కవిత్వమంతటా సౌందర్యాన్వేషణ, ప్రియురాలి వలపు తలపులు, ఆ తలపుల్లో వెల్లుబికే దుర్భర వేదన, విరహాగ్ని సెగలు కనిపిస్తాయి.

వేదులవారి కవితాఖండికల్లో విషాద పయోదధూమాలే ఎక్కువగా దర్శనమిస్తాయి 'దీపావళి' ఖండకావ్యంలో ఆయన బహుముఖ ప్రజ్ఞాపాటవాలు వెల్లివిరిసాయి. ఆ ఖండికల్లో విరబూసిన కవిత్వపు సొగసులు సాహితీలోకాన్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. 'ప్రణయమూర్తి' అనే ఖండికలో వేదులవారి ప్రణయ తత్వం పరాకాష్ఠ నందుకొంది. ఆయన ప్రకృతి చిత్రణలో ప్రణయ తత్వాన్ని దర్శించాడు ప్రకృతినే ప్రణ

దానికి ప్రతీకగా స్వీకరించాడు. తనకే ఒక ప్రణయమూర్తినిగా భావించుకున్నాడు. 'కోకిలమ్మ మిడిన కూవుకై 'విరహగీతాలాపన' చేయడం, మధు ప్రవాస ప్రణయ శేఖ' గొంతువిడనివికమా 'ప్రణయ మానప్రవృత్తి'ని చేపట్టడం తన దగ్గరే నేర్చుకున్నా యంటాడు. ప్రకృతి చిత్రణ ద్వారా తనప్రగాఢమైన వియోగ దుఃఖాన్ని ప్రకటిస్తూ ఇలా అంటాడు.

'ప్రణయ తంత్రుల విశ్వవిపంచి నేను
ప్రేమ హృదయ మర్మలోని నిర్ఝరము నేను
కరుణతీ గర్భితల సవిస్వాతిని నేను
నా గళమ్మె వియోగ సంయోగమురళి'

ప్రణయ తంత్రుల అనురక్తిం ప్రేమగే ఒక విశ్వవిపంచిగా తననూ, వియోగ మురళిగా తన గళాన్ని పోల్చుకుంటాడు కవి. 'ఏకాకి వియోగ గీతిక, నేను నిదుర, కన్నెలలదారి శోకరేయి కడలిపోతి, శోక విపంచీ విరహాశంత మొరసి రయిగా' అనే కృష్ణశాస్త్రి గీతాన్ని తలపిస్తున్నాయా పాదాలు. 'యాత్ర' అనే ఖండికలో వేదులవారు 'సామాజిక దృక్పథం'తో 'మూఢవిశ్వాస శృంఖలమ్ముల విదల్చి' కామిరవురూ కలశ కౌగిట ముడివడా లని ప్రేయసిని అర్థిస్తాడు. ఇక్కడ కవిసమాజంలో పాతుకుపోయిన మూఢవిశ్వాసాల్ని నిరసంగా వ్యక్తిస్తాడు 'ఒక క్షణము, అనే ఖండికలో కవి ప్రేయసీ ప్రియుల సంగమాన్ని ఉదయ సంధ్యల సంగమంలో పోలుస్తాడిలా.

'మసమి దివ్య సంధ్యల, కూడు
కొనుచు నుందు
రొక క్షణమ్మె భావనారోచి
యుదయ దీధి
సాధిత సమారం, మనవి యో
గ్యమునాలె

యొదవుఁ ప్రేమదేవతల
'రేయుంబవళ్ళు'

ఇక్కడకూడా వేదులవారు ప్రకృతి పోకడల్లో ప్రణయాన్ని ఆపాదించారు. 'విశ్వవీణాగళము నీరవించి పోయిన' 'మృత్యుశైశిక కాళిమంబు' గ్రమ్ముకొని నా తనను, తన ప్రేయసిని, దివ్యసంధ్యలుగా భావించిన కవి అవి కలుసుకొనే ఒక్క క్షణాన్ని ఎంతో పవిత్రంగా ఎంచి ప్రేమను దేవతతోనూ, రేయింబవళ్ళను వియోగ సంయోగాలతోనూ పోలుస్తాడు.

'ప్రేమ' అనే ఖండికలో వేదులవారు 'కల్లనం చిల్చిబోద్యి నీరస్తుకున్న' 'సీదారమందు'నాటుకొనే శూరులా 'ప్రబల కావి దీర్ణమై బాష్పవారి పదను కారిన యెద'లో ప్రేమ నాటుకుంటుం దని ప్రణయావస్థను చక్కగా చిత్రీకరించారు. 'విస్మృతి' ఖండికలో వలచి విరిసిన పూవైన వాడిపోని, నవనవప్రేమ పులకితానంద పద్మమునందు 'తేటిమబ్బు' మీద ప్రణయ యాత్రను సాగిస్తూ అద్భుతమైన భావసుమాలను వెదజల్లుతూ ప్రేయసి కోసం తపిస్తాడిలా.

'పులకిత హృదంతరమున సుప్పొంగిపోవు
నిండు ప్రాణంపు దలపులన్నిటినిగోసి
దండలుగ గ్రుచ్చి నీ మెడనిండ వైచి
ప్రేమనై నిల్చినాను నీ ప్రేమ నేను'

ఇక్కడ వేదులవారి నిశితమైన భావనాధార కనిపిస్తుంది. కవి తన శోకపూలవృక్షంగా, తన యౌవనంలోని తలపులన్నింటినీ పువ్వులుగా పోల్చుకొంటూ ఆ తలపుల్నే దండలుగా చేసి ప్రేయసి మెడను అలంకరించి చివరకు తానొక ప్రేమడుగా నిలిచాడు. తన జీవితాన్నే ప్రేయసికి అర్పించుకున్నట్టు భావించాడు. ఉండపోతగా వర్షం కురిపిసంతినే ఆకాశం బరువుతీరపోయినా తన హృదయాకాశంలో అలుముకున్న తీరిపోని 'విరహదుఃఖపు బరువు తలచుకుంటూ కవి 'పూలు వెన్నెలంతల చైత్ర నృత్యోత్సవములు సలుపుకొనే' ప్రేయసికి తనను భగ్న ప్రేమికుని చేసినందుకు 'కృతజ్ఞత' తెలుపుకుంటాడు.

'అనంత సాగరార్ద్రి గర్భజ్వాలద్భద భాగ్నితోడ' 'భగ్న హృదయ శకలము లే' మిగిలి జీవితమే విషాదాంత కావ్యంగా అగుపించగా దాన్ని 'చింపి దాని పుటలతో గాలిపటం చేసి, ఆడే ప్రేయసి మీద తీర్చుకునే 'ప్రతీకారం'గా భావించిన వేదుల 'నిరసన' ఖండికలో తన భగ్నప్రేమను ఇలా ప్రకటిస్తాడు. 'నన్ను ప్రేమించువారి యానందమునకు నేను విడువలేదొక్క యూర్పునగాని నన్ను నిరసించు నీ చిరునవ్వు కొరకు బ్రతుకు వెలిగించి వలపు నివాళియిడితి'

ప్రేయసి చిరునవ్వే సమస్తంగా భావించిన కవి ఆమె కోసం తన జీవితాన్ని వెలిగించి వలపుతలపుల కిరణాల నివాళు లర్పించుకుంటారు. 'ఈ నాటికి' అనే ఖండికలో వేదులవారు వియోగ వేదన చక్కని ప్రత్యేకతలతో వర్ణిస్తారిలా.

'చిట్టి వలపుల గూడు గట్టిన
చెట్టు కొమ్మ దారి కాగాఁ
చిట్టి వరె పెద చేతి కడవులఁ
బట్టి తిరుగాడక?'

తాను కట్టుకున్న వలపుగూడు నుంచి తప్పిపోయి దారి తెన్నూ కానరాక అడవి అనే బాధలు వెంబడి తిరుగాడే కవి హృదయమనే పిట్ట ఇక్కడ దర్శనమిస్తుంది. 'యుగయుగాంతర విశ్వమహోగ్ర దుఃఖ జీవగీతాలకు 'అన్నృత్తి' చెప్పుకొనలేని నిరాశా నిస్పృహలతో కొట్టుకలాడింది వేదుల గారి కలం. అందుకనే 'అశాంతి' ఖండికలో వారు

ణంపు శిథిలపు కేదారిలోన' 'తీరని పిపాసతో తన 'దుఃఖబాష్పలోనితమూల హాలాహలమును తానే త్రాగినట్లు అయన చెప్పుతున్నారు. 'కలయో' ఖండికలో ప్రేయసిని చందమామతో, తనను కలువ తోనూ పోల్చుకుంటూ ఆమె సుధాశీకర మ్ములకోసం పరితపిస్తాడు. 'దీపావళినాడు' ఖండిక వేదులవారి కవిత్వాని కంఠికకీ ఒక మణిహార మని చెప్పవచ్చు. ఎంతో ఉత్సాహంగా జరుపుకొనే పండుగనాడు వేదనకు కారణ మేమని ప్రశ్నించే నిశీథినికి 'లోన జ్వలియించుచున్న మహాజ్వల మౌన నొక స్ఫులింగ మే కాద యీ యుత్సవాన్ని' అని సమాధానమిస్తాడు కవి. లోకం పట్ల పెంచుకున్న నిరాశా నిస్పృహల్ని అనంతమైన వేదనను చిమ్మటలతో చెప్పుకుంటా డిలా.

'మెక్కిన కొలంది కాలితో ద్రొక్కి వేయు
నీ కఠినలోక మెల్ల బహిష్కృతమ్ము
రండు చిమ్మటలార! ఈ రాత్రికెల్ల
నాకలెనె పాడుకొను మీరెనాటి సుఖులు'

ఇక్కడ చీకటినే ప్రాణసఖిగా భావించిన కవి 'ఎవరికొరకో పదే పదే ఎదురు చూచు తనయెదను కృత్రిమానందభిక్షను, ఒసర్చుకుంటూ కఠినలోకంపై తీవ్ర విరసనను వ్యక్తం చేస్తాడు. ప్రేయసి నిర్మల ప్రేమ వార్నిధి ముందు సముద్రాన్ని ఒక నీటిబొట్టుగా భావించిన వేదులవారు విరహకల్లోలంలో పూగిపిలాడే తన హృదయావస్థను వర్ణిస్తారిలా.

'వినరాని ఘోషలో
విరిగిపడు తరగలే
విరిగిపాగీతము లాల
పించి వేధించునో'

దేశానికి స్వాతంత్ర్యంవచ్చిన శుభసందర్భంగా వేదుల వారి కలం 'భరతరమ్యాల బంధనమ్ముల' నుంచి విముక్తి పొందిన భరతమాతకు నీరాజనా లర్పిస్తూ 'జయగీతి'ని ఆలపించిం దిలా.

'కోటిగొంతుల పారతంత్ర్యో
చ్చాట జయగీతముల పాడుము
నా కెదము నీ కేతనము నా
నాదిగంతములన్'

బ్రతుకే దుఃఖంగా, ఆశపడుటే దుఃఖంగా, తలపే దుఃఖంగా, ప్రాణపతియే దుఃఖంగా భావించి 'శాశ్వత సుషుప్తి నుంచి, ప్రశాంతు జేయు మని ప్రేయసిని వేడుకుంటూ 'బాష్పకుంఠిత కంఠాన 'బాదరేశ' తన ఎదలో సౌందర్యగసం నింపుకొన్నా, 'ప్రేమ కావ్య మాదుఃఖ గీతులల్లు' కుంటూ తన 'పవిత్ర నయనంబు కణోజ్జ్వల మౌక్తికాలతో ముక్తావళి'ని కూర్చినా, 'నిత్య హింసా రింపాది నిద్రరుద్ర; భావనావాటి కాద్యాః కవాటములను తెరచుకొని, 'బాలకారు చివుర్చు పురిటి పొత్తిళ్ళ గతమునకై తలపేల, ఇతికేల తగవు, అరణిమథించి యజ్ఞాగ్ని రగిల్చి వెలిగించు కాగడా వెలిగించబోయి' అంటూ ఆశావాదపు ప్రబోధగీతము లాలపిస్తూ 'భావియుగముల కళ్యాణ పథము బట్టి వెలుగు నిడల జీవన వేణువూది' యీనాటి ప్రభాతగీతి'ని వినిపిస్తూ వేదులవారు తెలుగు సాహితీ కేదారంలో భావకవితా మధురిమల్ని వెదజల్లారు.

—...—

ప్రకృతికవితాకుమారి

'కవికోకిల' వనకుమారి

—శ్రీమతి భైరవభట్ల దేవీప్రకాశ్

ఆధునికాంధ్ర సాహిత్యములో అణిముత్యాలుగా ఎన్నదగ్గ వారిలో కవికోకిల దువ్వూరి రామిరెడ్డిగారు ఒకరు. దువ్వూరి వారి పేరు తలచుకొనే సరికి, 'పానశాల'లో ఉమర్ ఖయ్యాము 'అంతులేని ఈ భువనమంతయు పురాతన పాంథశాల' అంటూ కళ్ళముందు ప్రత్యక్ష మవుతాడు. 'అతని కవిత్వానికి పరిపక్వత చేకూర్చింది నేనే సుమా' అంటూ పలకరిస్తుంది 'పలిత కేశము.' శిల్పి. చిత్రకారుడు అయిన రామిరెడ్డిగారి చేతి కుంచె నుంచి కాక కలమునుంచి జాలు వారిన వాక్చిత్రాలను అంటూ, 'నలజారమ్మ' 'జలదాంగన', 'కృషీవలుడు', 'రవి-కవి' 'వనకుమారి', 'కడపటి వీడ్కోలు' కళ్ళెదుట నిలుస్తాయి. ఆయన రచనలన్నీ పేటికవే రసగుళికలు, విజ్ఞాన దీపకళికలు. అందులో వనకుమారి సుగంధ సౌరభాలు విరజిమ్ము అందాలవిరి. 1918 వ సంవత్సరంలో శ్రీ విజయనగర సంస్థానము వారిచే సన్మానము నందిన దీ 'వనకుమారి'. ఆమె ముగ్ధమోహన సౌందర్యాన్ని, జీవితగమనాన్ని మీ ముందుంచడానికి ప్రయత్నిస్తాను.

తరులతల నీడి రాజ్యరము, బంధుల వీడి, సమస్త సౌఖ్యముల్ దొరగి, వనీ నివాసము సల్పుచున్న ధరాతలేంద్రుని ఏకైక పుత్రి, సుందరి, సుమకోమలగాత్రి వనకుమారి వనేందిరగా భాసిల్లతి ముద్దరాలు. కరమున దోటి కత్తి, మొలకట్టిన పిల్లనగ్రోవితో, ప్రసవమాలలు ధరించి, ప్రతిదినము గొర్రెల మేపుకొనుచు వనసీమ రాజిత విలసిల్లుచున్న దామె. ఇలా ఉండగా ఒకరోజు మందను మళ్ళించడానికై వేణుగానము చేస్తుంది. కాని అంతకుముందే పెద్దపులి గాండ్రింపు విన్న

గొఱ్ఱెలు చెల్లా చెదరవడము ప్రకృతిలో పరవశించిన ఆమెకు తెలియదు. మంద స్వరపు కోకిలల కోసం, గువ్వల, క్రూర మృగాదుల కాననంబుల వెదకి ఎచ్చటను అవి కానరాక పోవుటచే చతికిలబడి చింతించసాగింది. తనరాకకై ఎదురు చూసే తండ్రికి, మందలు లోయలుపట్టిన వని ఏ విధముగా చెప్పా అని విచారి స్తుంది. ఆ విచారములో చీకటిపడడము, కారు మబ్బులు క్రమ్ముకొనడము, కూడా గ్రహించలేకపోతుంది. 'కన్నులకు విద్యుల్లత క్రన్నన మిరుమిట్లు గొల్ప' తా నున్న స్థితికి భయపడుతుంది. తనను వెద కుచు తండ్రి అడవికి వచ్చి ఏ విధమైన కష్టాలం పడుతున్నాడో అనివిచారిస్తుంది. ఇంతలో గిరి కోను తటంబులనున్న గొఱ్ఱె లను మెరపు కాంతిలో చూసి, పెన్నిధిని చూసిన నిరుపేదలా ఆనందిస్తుంది. ఆ మందని తోలుకుంటూ, అడుగున కొక యాపద బడియుక తప్పించుకొనుచు, కటిక చీకటి గాలివానలో మెల మెల్లగా కొండ దిగుతుంది. ఆ సమయములోఒక క్రొత్త వ్యక్తినిచూసి ఆశ్చర్యములోను, భయము తోను తెలివితప్పుతుంది.

ఆయువకు డొక రాజకుమారుడు. వేటకై వచ్చి, అడవిలో దారి తప్పుతాడు. గొఱ్ఱెల అరుపులు విని గొల్లపల్లె అక్కడ వుండ వచ్చునే ఆశతో వచ్చిన అతనికి, భీకరచిత్రమైన వనకుమారి మందను తోలుతూ కన్పిస్తుంది తనను చూసి మూర్ఛిల్లిన ముద్దరాలిని జల్లు ఎక్కువగా లేని స్థలమునకు చేర్చి సేద తీరుస్తాడు. తెలివివచ్చిన ఆమె, నవ్యరూపము, ప్రాయము కలిగిన, కృపాహృదయుడైన వ్యక్తినిచూసి, 'మా నాయనను, కుటీర మును, చేరే దారేది?' అని ప్రశ్నిస్తుంది. దాని కతడు 'నీకేం భయములేదు. మీ తల్లిదండ్రులవద్దకు జాగ్రత్తగా చేరు స్తాను. కానీ నువ్వు ఇక్కడ నిశీథమున గొఱ్ఱెలను ఎందుకు తోలుకున్నావు? అని అడుగుతాడు. తన భయము తీరగా తండ్రి తప్ప తనకు తల్లిలేదంటూ జరిగిన వృత్తాం తమంతా అతనికి చెబుతుంది. కృపాణ పాణియైన యువకుడు తోడురాగా మం దను కదల్చుతూ ఇంటిదారి పడుతుంది.

రేయి సగమైనా ఇంటికి చేరని కూతు కొరకై చింతిల్లిన వృద్ధుడు అడవికి బయలు దేరుతాడు. త్రోవలో ముళ్ళకంది అతనిని పొడవగా ప్రాణావశిష్టుడై, తనయ కొరకై విచారిస్తూవుంటాడు. ఆ సమయ ములో ఆ ప్రక్కనుంచే వెడుతున్న యువకుడు వృద్ధుని మూలుగు విని, అతని వద్దకు వచ్చి, అతడే వనకుమారి జనకు డని తెలుసుకుంటాడు. ఆ యువకునివలన తనకుమార్తె క్షేమము నరసి వృద్ధుడు సంతసిస్తాడు. అందరూ కుటీరానికి చేర రానికి చేరుతారు. గొఱ్ఱెలను దొడ్డిలో కట్టడానికి కూతురు వెళ్ళగానే వృద్ధుడు యువకునితో తన కథ చెబుతాడు. ఆ వృద్ధుడొక మహారాజు. మంత్రి పన్నిన కుట్ర ఫలితంగా అతని రాజ్యము శత్రు రాజులకు చిక్కుతుంది. దానితో తన ఏకైక పుత్రికను రక్షించుకొనడానికై వనవాసముచేస్తూ, ఎప్పటికైనా కాలము కలిసివస్తే ఆమెను రాణిని చేయాలనే వాంఛను ప్రకటిస్తాడు. అతని కోర్కెను తీరుస్తా నని యువకుడు మాట యిస్తాడు. మాటల సందర్భములో ఇంద్రసేన మూద్గ ల్యుని వలన వీరు కష్టాల పాలయ్యా రని తెలుసుకొంటాడు. కాని తాను అతని కుమారుడే అన్న సంగతిమాత్రము బయట పెట్టడు.

కళ తప్పియున్న తండ్రిని చూసి, తనయ బాధపడుచుండగా; నీరు తెప్పించి పట్టిస్తాడు. కొంత తెలివి వచ్చినరాజు కుమార్తెను పట్టుకొని భావగర్భిత ముగా యువకుని వైపు చూస్తూ కన్నుమూస్తాడు.

తండ్రి మరణముతో విరక్తి చెంది, మర ణించ నుద్యుక్తురాలైన వనకుమారిని పట్టి ఓదారుస్తాడు. ఆమె దుఃఖము ఉపశమిం చేలా నగరములోని వింతలు, విశేషాలు చెప్పి, తన వీడి నగరానికి రమ్మంటాడు. జ్ఞానము వచ్చిన దగ్గరనుంచి తిరిగిన, పెరి గిన వనసీమను వీడడానికి ఇష్టపడదు ఆమె. అప్పుడతను 'నేను వేటకై పరివా రంతో వచ్చి త్రోవ తప్పి, ఇక్కడికి చేరేను. నావాళ్లు నాకొరకు వెదకుతారు కనుక, నా క్షేమము వారికి తెలియజేసి, సాయంత్రానికల్లా తిరిగివస్తాను' అని చెప్పి వెళ్ళిపోతాడు. చీకటి పడినా అతను రాకపోయేసరికి ఒంటరితనము, చీకటిరేయి ఆమెను భయకంపితను చేస్తాయి. యువకునితో అప్పుడే ఆమె అనురాగవల్లి పెనవేసుకుంటోంది. అతను రాకపోవడంతో కాళరాత్రౌతుం దామెకు. అతనిని వెదకుతూ ఆమె అడ విలో త్రోవ తప్పుతుంది. మరునాడు దండ యాన్నే కుటీరాన్ని చేరిన యువకుడు, అక్కడామె లేకపోవడంతో ఆమెను వెదకుతూ వనిలో ప్రవేశిస్తాడు. చివరకు ఎలాగో ఆమెను చేరుకుంటాడు. ఆమె నింటికి చేర్చి, ఆమె జన్మవృత్తాంతము నెరిగించి, తన రాణిగా నగరానికి తీసుకు వెళతాడు. క్లుప్తంగా ఇది ఇందలికథ.

దువ్వూరివారి వర్ణన అత్యంత మనోహ రాలు. మచ్చునకు కొన్ని

వనకుమారి వాగు నీటిలో స్నానమాడు తీరు నీ విధముగా వర్ణిస్తాడు కవి.

జనన మాదిగ నీఁత స్వాభావికంబన
మీలతోఁ బ్రతి యొడ్డి లీల నీఁదు;
జాతు చేపను బట్టు భాతిగాఁ దలముంచి
యడుగు నున్నని రాళ్ళ నంది తెచ్చు;
కమలినీ షండంబుకడ గూఢముగఁ బొంచి
నీటి కోళ్లను వంచించి పట్టు;
పుక్కిళ్ళనిండుగా బూరించి నీరంబు
వారియంత్రముపోల్కిని ఁబైకి జిమ్ము;

ఉద్యానవనిలోని అంకురంబు లాంటి యూడి
కట్టినది చేల ముట్టంబు కట్టికొనగ
అతివ నప్పుడే గ్రొంబొగలావరింప
నడుము తెలుగొందు హొయమాన్ని వాల్క
వేలె

అవశ్వరమణి ముగ్ధమోహన సౌందర్యం
ఎలా వర్ణిస్తాడో చూడండి

ఆకుగోల చీర యంచుమూల
నంచిరాయు నందని పైట చెంగ యూ
తరుణికి లోక మిచ్చినదియు
చారభృ నాగరికంబు, కేవ సుం
దరత సుమ స్తమం బ్రకృతి
దాని కొసంగెను, నాగరాంగనా
పరిచితమైన లజ్జ ఎటు
వంటిదో కన్నెయెఱుంగ దింతయున్

ప్రకృతి కన్యయైన ఆమెకు నాగరికత ఎలా తెలుస్తుంది? అంతేకాదు తండ్రిని తప్ప వేరెవ్వరినీ యెరుగదామె అందుకే యౌవనితో -

'నిన్నుఁ గనుఁగొన్న వికసింపనున్న
సుమము
రీతి మోదకట్టు, మాతండ్రి యూతనిన్ను
మాతిని కోప్పిల్లి వృంతసంచ్యుతిని పొందు
పాంథ్యగాల ప్రంబువృ నాడదేలచుండు'

అంటుంది నాయికా నాయకుల వర్ణనలే కాక ప్రకృతి వర్ణన కూడ మిక్కిలి మనోజ్ఞంగా ఉంటుంది నక్షత్రాల్ని వర్ణిస్తున్న తీరు చూద్దాం -

'నకల జీవులను నిద్ర నలుపుకొరకు
తరుణి జోకొట్టి చదలు చందురుని యామిని
[illegible]గట్టు రసుగుండ్ల కాంతులఁగఁ
[illegible] యామయించెఁ దరళకాంతి

రాత్రి అనేకాంత జీవకోటి సంతసు భూమి అనే ఉయ్యాలలో ఉంచి, ఆడించడానికై ఆకాశ పందిరికి వ్రేలాడగట్టిన రంగు రంగుల పాదరసము బుడ్లలా నక్షత్రాలు ఉన్నాయట ఎంతటి మనోహరమైన వర్ణన! ఇలాంటివి అడుగడుగునా సాక్షాత్కరిస్తాయి ఈకావ్యంలో

ఇంక కరుణ రసావిష్కరణములో కవికోకిల కలము పారవశ్యకంట సిరాలికించక మానదు తండ్రి మరణించెనన్న సత్యాన్ని నమ్మినప్పుడు ఆ వనకుమారి దుఃఖాన్ని పట్టలేం

'కట్టఁ దగ దంచుఁ నిర్యుక్త పెట్టినపలి
చిమ్ము మందాకినీ ప్రవాహమ్ము పగిది
నింతవఱకును లోలోన నిమిడియున్న
కలది శోక మపారమై విస్తరించె'

పుట్టింది మొదలు తండ్రి తప్ప వేరే లోకము తెలియని ఆమె తండ్రి మరణానంతరము ఇలా అంటుంది

'నను నొంటిగ నీ వని విడి
చనుదెంచఁ దలంచి నావె? సర్వము నీవే
యనుకొందు జీవితంబున,

అని మరణించడానికి ఉద్యుక్తురాలవుతుంది కాంతత్వాన్ని గురించి, మరణాన్ని గురించి ఇతను చేసిన వ్యాఖ్యానాల్యాలు, ప్రత్యక్షర సత్యాలు.

'కష్టజీవికి కన్నిటి కాల్వయైనఁ
గాంచ కము నిలయదు కనికరమున
ధారణీపాల పాలన దండమునకు
కాంచి యాగదు, క్రూరయైన
విరతి గొనదు,'

అన్న పద్యము 'పలితకేశము' నుండి -

'కాంతరక ప్రచార మెంత
ఖండ నిశేదము నాగళోద భూ
పాలుని యాజ్ఞమం, నరము
ల తృష్ణ ప్రయత్న దిక్కులెల్ల
చాలుని కంటి వెట కొరటాలట '

అన్న పద్యమునకు,

'తల్లుకేగాదు పుట్టిన యిల్లు త్రొక్కి
కోటులకుఁ జాత్రు సిద్ధంబు పాటలో[illegible]
యెవరెవరి యాస పైఁడేలు నింతలోన
వారు చను వెంట రక్తంబు [illegible]
అన్నది

మనను మందిన త్రోవల [illegible]
అను పద్యమునకు మూల మనిపిస్తాయి.

కవికోకిల దువ్వూరి వారి లేఖిని [illegible] జాలువారిన కావ్యరత్నం 'వనకుమారి' [illegible] కుమారి అమె అందాలని [illegible] నాభావన అందినంతవరకు [illegible] దుంచడము జరిగినది అంతర్ని ఆ క[illegible] కావ్యంచడానికే కోరిక కలిగిస్తే [illegible] కవికోకిల కలం బలం [illegible] చేతనావిశదం అవుతుందే తప్ప '[illegible] మారి సాంతర్యలోపం ఏ మాత్రం [illegible]

(20వ జాతీయ గ్రంథాలయవా[illegible] త్సవ సందర్భంగా విజయనగరము [illegible] జాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథా[illegible] లో 'విజయభావన' నిర్వహించిన '[illegible] త్య సింధూరము' సభలో చదివిన స[illegible] వ్యాసం)

"శ్రీ ముఖలింగేశ్వర శతకం"

—శ్రీ పి. మోహన్, ఎం.ఏ., ఎం.ఎడ్.,

శ్రీ ముఖలింగేశ్వరుడు 'శం' కరుడు, శంకరుడు. జలప్రధానం తీర్థం, స్థానము క్షేత్రము త్రియుతమైన ముఖలింగేశ్వర క్షేత్రము సర్వార్థప్రదం అని స్కాందపురాణములో యీ లింగాని తారకాణి కరాణిస్త్రె, ... ముక్తిదం లింగం ముఖలింగం ... కయః' అని చెప్పారు

ఇలాంటి మహిమగల క్షేత్రం ముఖలింగ క్షేత్రంలో వెలసిన ముఖలింగేశ్వరుడు కృతయుగంలో బంగరు గోవిందేశ్వరు త్రేతాయుగంలో వెండి మధుకేశ్వరుడట ద్వాపరయుగంలో కంచు ... లింగేశ్వరుడట

శ్రీకాకుళం జిల్లాలో వంశధారా నదీతీరాన గల శ్రీముఖలింగ క్షేత్రం భక్తుల పాలిటి కల్పచెట్టు. కళింగ ... పండితులకు పట్టాభిషేక ... ఈ క్షేత్రం 8 వ శతాబ్దంలో నిర్మించ ... ఆ క్షేత్రానికి నాటి రెండవ కామార్ణ[వుడు] అంకితం చేశాడు. నేటికి ది నిత్య ... కేంద్రమై విరాజిల్లుతున్న దనటం ... సత్యం

ఇంతటి క్షేత్రాన్ని గూర్చి అనేక విధాలుగా వివిధ కవులు రచించినా, ఏ మూల నుండి చూసినా ... లపొద్దు దేవరలా వెలుగులీను తీపికవి ... శతాధిక గ్రంథకర్తగా ... ప్రఖ్యాత శ్రీ మాలా పేరన్న శాస్త్రి ... శ్రీ ముఖలింగేశ్వర సుప్రభాత ... శతకరాజాన్ని రచించి ... మంచి యశస్సు నార్జించారు.

శ్రీ శాస్త్రి గారికి కలంతో సృష్టిలా ఉంది సంపెంగ పూలు అంటే యిష్టంలా వుంది రంగురంగుల అయిదేసి కలంతో దీటుగా వాగ్దేవి సంపెంగలు చేర్చి మాట ఎనిమిది పూలతో మాలకట్టి శతక సరస్వతి కర్పించి, శతక వాఙ్మయాన్ని సుసంపన్నం చేసి శ్రీ ముఖలింగేశ్వర కృపాకటాక్ష పాత్రులై ధన్యజీవులైనారు అంటే అత్యంత చందనాల నివృత్తి కి 4 అన్నమాట

ముందుగా శ్రీముఖలింగేశ్వరునికి తన కలం కన్నెతో మేల్కొల్పులు పాడించారు 'లేవయ్యా! మల్లో ... నాయ! 'అని 'భక్తాసురక్ష మధుకేశ్వర సుప్రభాత'మ్మంటూ తన కలం కోమలాంగి భక్త్యంజలి ఘటింపజేసారు

శతకానికి ముందు శతకరచన కీవిధంగా సుప్రభాతం పలికించటం, ఫలశ్రుతి, మంగళాశాసనం, ప్రపత్తి స్తోత్రం, శ్రీ ముఖలింగ దండకం చేర్చటం శతకమం దరి అందాన్ని యిబ్బడి ముబ్బడిగా పెంచాయి'

వెంకటేశ్వర సుప్రభాతానికి దీటైన యీ సుప్రభాతంలో ముఖలింగ హరుడు కీర్తించబడ్డాడు ఫలశ్రుతిగా ఈ సుప్రభాతం నిత్యం ప్రభాత సమయంలో పఠిస్తే సర్వార్థసిద్ధి, అభయం కలుగుతా యని శ్రీ శాస్త్రి గారు చెప్పారు వంశధారానదీతీర పవిత్రాలయ వాసియైన 'ముఖలింగా'య మంగళాశాసనం పలికారు ప్రపత్తి భావంతో 'మధుకేశాత్సో సుదాత్సో 'నమస్తే' చెప్పారు శంకర స్తోత్రంలో 'పాతకనాశకమే శరణం' చేసుకుంటూ ఆదిశంకరుల వారిని తలపింప చేశారు.

దండకంలో శ్రీ శాస్త్రి గారు శ్రీముఖలింగేశ్వర పురాణగాథను వెల్లడించారు. దండకంలో, దశవర్ణనలో గజేంద్ర మోక్షంలోని పోతన యీరాయనలో కనిపిస్తాడు స్థానీయులైక వ్యాయంగా దండకంలోని కథ ఒకింత పరికిద్దాం,

వింధ్యుడు తపోబలంతో పరమేశ్వరానుగ్రహం పొందుతాడు గర్వంతో ఆకసమంత ఎదుగుతాడు సూర్యగమనానికి అడ్డువస్తాడు లోకము అల్లకల్లోలమైతే గురువు అగస్త్య మహార్షి ధర్మమా అని తలవంచుతాడు అగస్త్యుడు దక్షిణాన గల ముఖలింగములో స్థిరపడతాడు. దక్షిణకాశిగా దానిని అభివర్ణిస్తాడు.

ద్వాపరయుగములో వామదేవమహర్షి వంశధారానదీ తీరాన యాగము చేస్తాడు అచటి కేతెంచిన గంధర్వాదులు అట కిరాతక స్త్రీల నగ్న సౌందర్యానికి ముగ్ధులై పైతికపతనము చెందుతారు మహర్షి శపిస్తాడు. ఫలితము కిరాతకులౌతారు మధుకేశ్వరుడైన ముఖలింగేశ్వరుని అనుగ్రహముతో దర్శించుకొని శాప విముక్తి పొందుతారు

ఆవిధముగా మారిన కిరాతకులరాజు చిత్రసేనుడు భార్య చిత్తి మధుకేశ్వరుడున్న పుట్టచోట ? మధువృక్షములంటే ఇప్పచెట్టు పెరుగుతుంది దానికి రెండు కొమ్మలు ఒక కొమ్మ చిత్తికంటు వస్తుంది దాని పూలమ్ముకొని జీవిస్తుంది కొన్నాళ్ళకు చిత్కళ' యనే ఒక సుందరజంగమ స్త్రీని పెండ్లాడి రాజు రెండో కొమ్మను ఆమె కిస్తాడు ఆమె మధుకేశ్వరుని అనుగ్రహమువల్ల ఆ కొమ్మనుండ బంగరు పూలు పొంది అమ్ముకొని సుఖంగా జీవిస్తుంది 'చిత్తి'కి చిరాక్కుతుంది తన వంతు కొమ్మను మార్చమని చిత్రసేనుడి కోరుతుంది మార్చినా చిత్కళ భక్తిఫలితంగా

గారుష్మాణే పొందుతుంది. ఏది మధ్య రము పెరుగుతుంది మధ్య సరిగానూ గాధవుందు అన్నట్లు ఇక చేసేదేమి ట్లు నటి చేస్తాడు 'ఉత్కార' భక్తి ఇచ్చి మధుకేశ్వరుడు ముఖలింగేశ్వరు ంగా శిలాకృతిలో అవతరిస్తాడు. గంధ ర్వాణ శాపవిముక్తి అన్నదంగ భక్తిసం ద విరాజిల్లగా వ్రాసిన యీ దండకం 'తియ్యని తేటతెల్గు' తేనెసోనగా గావ్యార్థాని వాగమృతాన్ని చవిచూడ లము.

ఇంతవరకూ పుష్కరపత్రాల్లో స్తుతి చేసిన కవి ధూర్జటిని కలము కలగాని గోచ్చసరికి కొంగ్రొత్త తళుకు లీనుతుంది. అయితే శతకములో యావత్తూ పరమ పుని రూపగుణవర్ణనా, లీలాచిత్రంగా, నారీహరాద్వైత భావ సంభావనా, నవధా భక్తి భావగరిమా, మహేశు మహిమా, సమాజగత దుర్గతుల ఎత్తిపొడుపూ, అన్నిటా మంచి ధారాశుద్ధితో గల చక్కని అర్థనిబద్ధతా గోచరిస్తాయి.

ధూర్జటినీ, వ్యాసునీ, కాళిదాసుని ప్రస్తుతిస్తూ పూర్వకవులవలె సుకవిప్రశంస చేసిన శ్రీశాస్త్రిగారి శతకంలో సంప్రదాయపు ఛాయలు కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి. సంస్కృతాంధ్ర భాషలపై అపారమైన మక్కువ చూపిన కవి శతకము మణిప్రవాళ శైలిలో సర్వసర్వత్రా వెలుగు లీనుతుంది. దాస్యభక్తిని ప్రతిబింబించిన పద్యాల్లో (ప 11) శశిశేఖర శర్వా చెప్పిన భృత్యస్య భృత్యస్య భృత్యునిగా కవిగారు రూపాంతరం చెందడం వారి సరళహృదయాన్ని ప్రతిబింబించింది.

మహేశా! యని సంబోధిస్తూ 'జగమ్ముల పుట్టి పాల్పుచున్ నీ యుదరమ్ము నన్నడగు' నని (ప 1) చెప్పిన తీరులో జయకారుడైన శివుని ప్రత్యక్షము చేశారు. అవాఙ్మానస గోచరుడైన శివుని అద్వితీయ తత్త్వాన్ని ఉగ్గడించి కవి శతకము కలియుగంలో అటునట అత్యాశ్రయత్వం గోచరిస్తుంది. భక్తి తక్క అవ్యాజ్యాలను కోరని (ప 18) కవి శతకములో 'అల్పసంతోషి'గా కనిపిస్తుంది. కర్మసిద్ధాంతాన్ని నమ్మిన కవిహృదయం లో 'ఖేదినో, పెరమెచ్చుకోనో, ఏ విధంగా ప్రార్థించినా తన పాలి దైవం లేని శివుడు ప్రత్యక్షమౌతాట్ట.

'అసన్నా శశమూర్తి!' అని సంబోధించి (ప 28)న ప్పుడు శివుడు సర్వ జంతువుల్లో సమానముగా ఉన్నా శివుడు అసత్యుని నాశనము చేయగల సమర్థుడన టంలో సగుణభక్తి ప్రతిబింబం కనిపిస్తుంది.

ఒక సువ్వరి భక్తుడు ముఖలింగనికై ఓ పెద్దగోలెంచేసి ఆలయానికి తెస్తాడు. అది గర్భగుడిలోనికి దూరనంత పెద్దదైంది. వాపోయిన భక్తుని అనుగ్రహించి ఆశ్చర్యచకితుణ్ణి చేస్తాడు ముఖలింగేశ్వరుడు మరునాటికి గర్భగుడిలోనికి చేరతుంది. ఇందులో అద్భుతరసము జాలువారుతుంది. ఈవిధమైన ముఖలింగేశ్వరునికి సంబంధించిన పద్యాలు (ప 19, 20) 'ప్రేక్షా'పె మాత్రం లెక్కించవచ్చు కాని చాలపద్యాల్లో ధారాశుద్ధితోగల శివ సంకీర్తన కనిపిస్తుంది.

చాటెద 'దండ దండ' అను పద్యం (35)లో కవిగార్లో రామదాసు కనిపిస్తాడు. అయితే యీ శతకంలో విశేషంగా పేర్కొనదగినవి నేటియుగ తత్వాన్ని సైతమూ ఆకర్షించేవి పద్యాలు లేకపోలేదు.

'పండిన ధాన్య మంతయును పాతర కోయుచు ప్రక్కనుంటివా రెండుదు నుండి గాచి యిడ రేమిటి స్వార్థపరత్వ చిత్తులై' (ప 46) అన్న పద్యములో కవిగారి మానవతా దృక్పథం సర్వాంతర్యామి అంతగా పెరిగింది.

శివకేశవుల అద్వంద్వత్వ పద్యాలతో పాటు, కవిగారు 'నిరక్షర కుక్షులై పెద్ద సైరవులో!' (ప 47) అన్న నిష్ఠురాన్ని చాటిచెప్పి నాటియు యుగధర్మాన్ని ప్రతిబింబించారు. 'చదువుల గజ్జలాడుచును ప్రకృష్టముగా ధనంబు గూడ్చెదరు' (ప 51) యని సుడిసిన కవిహృదయములో విద్య పరమావధి గల అర్థం 'ప్రెస్ అండ్ బటర్' ఎయిమ్‌ను గుర్తుచేస్తుంది.

'పాటిజనాళి పాటులను [illegible] చేయగ పోవరెవ్వరని' (ప 56) పేర్కొంచి కవిగారికి అము 'రాక్షసులట్లు గొంతుకుల్ చక్కచక్క గోయుచు [illegible] చక్కని పద్ధతి' అని వ్యంగ్యంగా [illegible] సమకాలీన జీవితాన్ని దర్శింపజేసి చూపారు.

భక్తుల్ని పరీక్ష చేయరాదని [illegible] మైత్రగా చురకంటించింది కవిగారి కలము. ఘురిక లోకులనే! కేవలం మార్కె [illegible] (ప 67) చెంత ధర్మ [illegible] ఆకలం ఘూర్ణించదని చెప్పకతప్పదు. 'ఒకతలదాల్చిన రాజులు లిప్పము చేసి [illegible] ఉన్నా రన్న కవిగారి కలంబాకురి [illegible] రిత మహిమాన్వితమైంది.

'తపోవైభ'వ చూపిన పరిశుద్ధ స్వాతం[illegible] యం 'చదువులలో మర్మ మెల్ల చదివి[illegible]' ప్రహ్లాదుని నిలయముగా విరాజిల్లుతుంది.

సంస్కృతాంధ్రాల మంచి ప్రాధాన్యమిస్తూ శక్తివంతముగా మణిప్రవాళ శైలిలో రచించిన పద్యాల్లో '[illegible] సంభవ ముఖాంభోజ సర్వసుపర్వ సమ[illegible] కరుదవు' వంటి దీర్ఘ సంస్కృత సమా[illegible] లను శ్రీనాథుని మాదిరి వాడడంతో పాటు, పుట్టపర్తి, తాళ్ళప్రోలు [illegible] జాషువ దేశ్య అంగడి సర్వ [illegible] యని అల్లుని నోట కవిసైని [illegible] బాపడలో కోపిన అర్థం, [illegible]

...ంచే' మన్నన నాడు తెనుగుపదాల ...గారం'లా సుతికట్టిన పిరికిభిరంగా ...కావి అల్లినట్టుంది.

...కావ్యాలలా కవిగారి 'ఉపమా ...లు' - 'మాణిక్యరేఖ పంక్తిక్, ...కొటునిచ్చు సరసీజ మాలికలు', ...మందు స్రక్రమముగ కొత్తలల్ ...ల గ్రాలగ జేయగ జెడ్డను పరమాద ... విధాన' మన్నగునని ఉదాహర... ఉపనిషత్తో నిత్య నటిస్తు చేసి ... లాంటి కవ్యాల్లో దృష్టాంతాలు ...న్ని కావ్యాలు అంత్యాను ప్రాసాది ...అలంకారాలు కొల్లలు

...ఏక సందర్భంలో సరస భక్తి కన్న ...లా తెలియవస్తుంది. శాంతరసమూ ... తొణికిసలాడుతుంది కథకన్న, ...వర్ణనకు మిన్న ప్రాధాన్యమిచ్చిన ...ప్రబంధాల యుగంలో అలాంటి గోదా ...కావ్య పఠనీయం. వారి హరాద్వైత ...న్ని దాటి చెప్పే పిరికవ్యాలు అమృత ...లా ప్రవహిస్తాయి.

... ఖ్యాతి వహించిన భారతి ...లో ప్రకటించిన యా కవి(త) చక్ర ...ము సూర్యతేజాన్ని స్మరించుకొంది ...వృత్తం చుట్టూ తిరిగిన కథగల యా ... మధురకావ్య కలసుమంచి మధువు ...ఆస్వాదించటం మధురాతి మధురం.

'సర్వ శుభదాయక శ్రీ మల్లింగ ...!' అన్న మకుటములోగల యా ... యతీంద్రుడైన కవిగారి ...లు పూర్వగల సమర్థులని చిన్న ...ద్యాలు నిరూపించాయి నాల్గవ పంక్తి ...లో అక్షరము తప్పకుండా త'కేదా 'ద' ...తేరాల్సిన నియమాన్ని పాటించి ... గాను అలవోకగా యతులను నియమిం... ఇది బహుశా శ్లాఘనీయం. ...ద్యము నాల్గవ పంక్తిలో ...లో తకారాన్ని 'యతి'గా ఉప

తరువాయి 17వ పేజీలో

వ్యావహారికము - గ్రాంథికము

'అభినవరామకృష్ణ', 'కవిచంద్ర'
— అద్దేపల్లి లక్ష్మణస్వామి, బి.ఏ.,బి.యిడి.,

*వాడుక భాష! భాగ్యమిది ప్రత్యక్షంబుగ బట్టుచుండి రీ
నాడిటు తెల్గువారలు ఘనంబగు గౌరవమిద్ది, పత్రికల్
వాడుచు నుండె నిన్నటిల భావములన్ ప్రకటింప నేఁడు నీ
వాడిన మాట, పాడినది యంతయుఁ జాటగ సాగెఁ జిత్రమో!
*వ్యవహారంబున సర్వమీవె నడిపింపన్ జాలు దా గ్రాంథికం
బెవ్వఁడున్ గోరఁడు, కోరరాదు, ఘనసాహిత్య ప్రియుండేనగున్,
భువిసై శయ్యాది కేనికిన్ వలయునో వ్యుత్పన్నుఁ దూహింపఁగా
నవ సాహిత్యము తారుమారగుచో హాస్యాస్పదంబయ్యెడిన్,
*నిజమగు గావ్య భాషకును నిత్యము సుంతయు లేదు, కయ్యమే
మూకనిపించుచుండును సుమా! పరికింపఁగఁ గావ్యభాషది
వ్యాకృతిశుద్ధమై సకల వ్యాకృత బద్ధముగాఁ దెలుంగు నీ
కాకడఁ దావులే, దిది యథార్థము, వాడుక భాష! వింటివే?
*ప్రథితన్ భాసిలునట్టి సారతరమౌ ప్రాచీన సాహిత్య సా
రథ మామ్రేడనము చేసి దానఁగల సారస్యస్ఫురన్మాధురీ
విభవం బెవ్వఁడు పొంది తన్మయతఁ గన్పింపన్ సమర్థుండగున్
శుభదుం డాతఁడె, యట్టిలోక హిత తేజో మూర్తిఁ గీర్తించెదన్!
*ఛందోవ్యాకరణంబులన్ వదలినన్ సాహిత్య సంపత్ప్రభా
బృందంబున్ విడనాడినట్లయి, మహామోహాంధకార ప్రథా
సందోహంబు వరించినట్లయగు, నజ్ఞానంబు గార్కొంచు నిన్
మందున్ జేయుఁ, గ్రాంథికంబు విడువం గారాదు సుమ్మెవ్వరున్!
*వద్దని యంట గ్రాంథికము వద్దని యంటయె భారతాదులన్,
వద్దని యంటయే మఱి ప్రబంధ విలాసములఁ గావ్యజాతమున్
వద్దని యంటయే, అమృత పానము సొంపగు కాలకాలికల్
వద్దని యంటయే, యిటుల వద్దని యంటయె బుద్ధిమాంద్యమౌ!
అవురా! వ్యాకృతి, ఛందమున్ జదువ విద్యాభ్యాసకాలంబునం
దవకాశం బది యుండఁగావలయు, శూన్యంబయ్యె నేఁడద్ది, యిం
కవఁ దేరీతిని నేర్వఁగాఁ గలుగు? సాహిత్య ప్రియుం భాష్యమాం
దవు రెట్టుల్? మది యోచనల్ చలుపరే ఆంధ్ర ప్రదేశంబునన్!
*కావలె వ్యావహారికము గ్రాంథికమున్, వినిదేని కేదియో
యావలయొంటిగా వాడనదె నిది రెండును నేర్వఁగావలెన్,
నీవే వ్యావహారికము నే వరియించిన గ్రాంథికంబునున్
బావనమైన కావ్యరసపానము దక్కదు నీకు నెన్నడున్,



యోగించటము పాలలో కనిపించని వెన్నలా వెన్నదొంగలా ఉంది.

ఇక ప్రాసలు సరేసరి. అవివాటికవే చేతులు కట్టుకొని కవి కమాండెంట్ గారి ఆనలకు శిరసావహిస్తాయి. దాక్షు ప్రశంసలో 'క్ష' ప్రాస దీనికి ఉజ్జ్వలోదాహరణము. సుకుమారలింగేశ్వరు సామాంతరము గల శ్రీకళ్ళా ఈశ్వరరావుగారు యీ శతకకన్యను చేపట్టి కృతార్థులగుటము బహుధా ప్రశంసనీయం.

కళాప్రపూర్ణ బ్రహ్మశ్రీ వెంకరాజు వారి సంస్కృత ప్రశంసా శతక పఠనీయ కేంద్రమణిరాగా, నాటి భారతీతీర్థాధ్యక్షులు డా॥ శ్రీ॥ శ్రీ రామరాజుగారూ, నేటి ప్రధాన కార్యదర్శిగా సమర్థదీక్షతో నడిపిస్తున్న కుశాగ్రబుద్ధిగల శ్రీ కాంతేశ్వరుల వారూ, కవి సార్వభౌమ శ్రీ శ్రీనాధ వారూ కవిగారి కలమునకు అలంకరము చేశారు. చర్విత చర్వణ మిదేల! చదివి ఆనందిద్దాం! అనుభూతి మధురంగా మిగుల్చుకుందాము.

ఒక్క విషయము చెప్పి ముగిస్తాను. ఈ శతక కథనం వెనుక ఓ చక్కని మనో విశ్లేషణా, ఆధ్యాత్మికానుభూతి వెల్లడవుతుంది.

చిత్రసేనుడు విచిత్రమైన మనసునకు ప్రతీక. 'చిత్తి' మనసే! అయితే అది కోతి! మరి చిక్కాలా మనసే! అది మార్గదర్శిని. చిత్తిని కోతిగా వాడితే చిత్తు తప్పదు. చక్కగా ఉపయోగించుకుంటే మనస్సుని భూతల స్వర్గాన్ని పొందగలము. అయితే చిత్రమైన మనస్సు కాస్వరూపమేలో, 'అతి సమీపస్థితిని, అతిదూరస్థితిని గల సర్వాంతర్యామిని ఆశ్రయిస్తే కాపట్టిన చేశాఖైనా బంగారం పూలు పూస్తుంది. ఇహం పరం బంగారం పండుతుంది. అదీ సంగతి. మనసు సుగతి. మానవత్వమంటే ప్రగతి.'

గ్రంథపరిచయము

1 నాగరికం

శ్రీ శాస్త్రి మల్లికార్జున శర్మగారు (ఆల్ ఇండియా రేడియో విశాఖపట్నం ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్) రచించిన ఎనిమిది కథానికల సంపుటి. గ్రాను సైజు రమారమి 100 పుటలు. వెల రు 10/.

ఈకథలు అతిసరళమైన వాడుక భాషలో వ్రాయబడినవి. సామాన్యజనాళికము నిత్యజీవితములోని సంఘటనలు కళాత్మకముగ ఇందువివరింపబడినవి. కొన్ని సమస్యలకు సముచిత పరిష్కారములు సూచింపబడినవి. కొన్ని 'సర్వజనాంగీకృతములు కాకున్నను చెప్పిన విధానము ప్రశంసనీయము. సమస్యలను సందేశమును కథనపద్ధతిలో వివరించిరు మనోజ్ఞము. వీరి వాక్యవిన్యాసము మీరు కథక చక్రవర్తి శ్రీ పాద సుబ్రహ్మణ్యశాస్త్రి శైలిని స్మరింపజేయుచున్నది.

ప్రతులకు శ్రీ.యజ్ఞప్రసాద్ 30-8-14 భాను స్ట్రీట్, డాబాగార్డెన్స్. విశాఖపట్నం 530002 అడ్రసుకు వ్రాయవలెను.

2. శ్రీరమణుల సంగ్రహజీవిత చరిత్ర – ఉపదేశసారాంశము

ఈగ్రంథమునకు రచయిత శ్రీ సాధు ఓం. వీరు ఆంగ్లములో రచించిన గ్రంథమునకు ఆంధ్రానువాదకులు శ్రీ కొంపెల్ల లక్ష్మీనారాయణ. క్రౌను క్వార్టరు సైజు సుమారు 60 పుటలు వెల రు 3-00. ప్రతులం లభించు చోటు 1 శ్రీ మైకేలు జేమ్సు

శ్రీ శాస్త్రిగారి రచనలన్నీ వెలుగు చూచి సత్కిరణాలు ప్రసరింపజేసి లోకాన్ని 'స్వయంతీర్త్వా పరాన్ తారయతే' అన్న రీతిని భాసించుగాక!

—···—

శ్రీ అరుణాచల రమణ నిలయము 11-B మునస్ఫుల వినాయకర్ వీధి. శ్రీ రమణ నగరము, తిరువణ్ణామలై 606603 తమిళ్ నాడు. 2 గీతాభక్త మండలి 12/37 గాంధీపురం, రాజమండ్రి 533103.

శ్రీరమణమహర్షుల ఆధ్యాత్మిక జ్ఞానమోపాసన గల వారందరికీ సుపరిచితము. 'ఈగ్రంథము మహర్షుల వారి జీవితము నేకాక వారి యుపదేశముల యందలి సారమును తెలియజేయుచున్న'దని శ్రీ నటనానంద స్వామివారి వాక్యముల వలన దీని వైశిష్ట్యము సుస్పష్టము. సరళ సుందరమైన తెలుగులో శ్రీ లక్ష్మీనారాయణగారు దీనిని అనువదించిరి. గీతా వివరణాద్యాధ్యాత్మిక కృషిలో మునిగి తేలుచుండు లక్ష్మీనారాయణగారి చేతిలోని రచన కనుక విలువను గడించుకొన్నదనుట నిస్సందేహము.

3 ఉదయరాగం

రచయిత శ్రీ నల్లా నరసింహమూర్తి. క్రౌను ⅛ సైజు 36 పుటల ఖండ కవితా సంపుటియిది. దీని వెల రు 3/-లు. ప్రతులకు నల్లా నరసింహమూర్తి బి. కాం. కార్యదర్శి సాహితీమిత్రమండలి 4-23-16 అమలాపురం-533201 చిరునామాకు వ్రాయవలెను.

భావుకతలతో నిండిన పదాలతో వీరు వెలువరించిన కవిత ఒక్కొక్కటి ఒక్కొక్క సుగంధ భరితము. సుకుమారము పొటమరించి పల్లవించును. వీరి ఈగ్రంథంలోని మొదటి కవిత ఉదయరాగం చూస్తే సుమచిత సంస్కృత సంకలనంలో కూడ వీరి సిద్ధహస్తులుగా మనకు గోచరిస్తుంది. వీరింకా వెలువరించిన భావాలు ముగ్ధ మనోహరాలు.

)-(

సంస్కృత భాషాభివృద్ధి

ఇటీవల గౌతమీ ప్రాంతీయ గ్రంథాలయములో బ్ర.శ్రీ. రేమెళ్ల సూర్యప్రకాశ శాస్త్రిగారి అధ్యక్షతన విజ్ఞానపరిషత్తు వారి యాజమాన్యమున సభ జరిగినది. విశాఖపట్టణం ఆలిండియా రేడియో ప్రొడ్యూసరు శ్రీ వి. విజయభూషణశర్మ ప్రధాన వక్తగా 'సంస్కృత భాషాభివృద్ధి' అనే విషయంపై సుమారు 1½ గంటలు చక్కని ప్రసంగము చేసినారు. సంస్కృతములో గల విజ్ఞానవిశేషములను సోదాహరణముగా వివరించి ప్రస్తుతము సంస్కృత విద్యాభ్యాస విధానమందలి బాగోగులను చర్చించిరి. జనబాహుళ్య వ్యాప్తిలోనికి రావడానికి సులభబోధన పద్ధతులను గురించి అనేక సూచనలు చేసిరి. ప్రజాస్థాయిలోను విద్యాలయాలస్థాయిలోను ఇతోధిక కృషి అవసరమని ప్రభుత్వము కూడ ఇందు ఎక్కువగా సహకరించవలెనని తెలిపిరి. సరళ సుందరమైన వారి ప్రసంగము శ్రోతలను మిక్కిలి ఆకట్టుకొన్నది.

శ్రీ కొత్తపల్లి వీరభద్రరావుగారు (తెలుగు విశ్వవిద్యాలయాధిపతి) విజయభూషణశర్మగారు తెలిపిన విషయములను శాస్త్రాధారములతో విపులీకరించి సంస్కృతభాష అభివృద్ధి చెందవలసిన విధానమును వివరించిరి కొందరు ఆధునికులు సంస్కృత విజ్ఞానముపట్లగల చిన్నచూపును ఖండించుచు సంస్కృత విజ్ఞాన విశేషముల నుగ్గడించుచు శ్రీ ప్రథమ సుబ్రహ్మశర్మ, శ్రీ మధిర కృష్ణమూర్తి శాస్త్రి శ్రీ చిర్రావూరి శ్రీ రామశర్మ ప్రసంగించినారు.

అధ్యక్షులు సూర్యప్రకాశ శాస్త్రి గారు యథార్థ సంస్కృత విజ్ఞానవ్యాప్తి ఆవశ్యకతను నిరూపించిరి. వేదాదులను తెలుగులోనికి అనువాదము చేయాలనడం అనాలోచితమైన పనిఅని మిక్కిలి మక్కి అనువాదము వలన ప్రయోజనము లేకుండుటే కాక అపార్థములు, అనౌచిత్యములు, అనర్థములు సంభవించునని వేదమంత్రార్థ వివరణోదాహరణ సహితముగా తెలిపిరి. సరియైన పద్ధతిలో పరిశోధనలు జరపి సంస్కృత విజ్ఞానము నవ్యయుగమునకు వినియోగించుకొనవలె ననిరి. సంస్కృత పఠనమును, పండితులను పోషింపవలసిన అవసరమును వక్తలందరు పెక్కు విధముల నుగ్గడించిరి.

—0—

కవి - కవిత

— శ్రీ పోతేపెద్ది రాధాకృష్ణమూర్తి, ఎం.ఏ., ఎం.ఫిల్.

*గణములను గూర్పఁ బద్యమ్మె, కవిగాదు
దాని లక్షణమే వేఱు, దారి వేఱు;
అందలిని వరియించ దా సుందరాంగి;
ఆమె కడగంటి చూపు రాజ్యమ్ము సేయు

*వ్యాస వాల్మీకి నన్నపార్యాది బుధులు
నేటికిని యశఃకాయులై నిలిచి రన్న
వారు సత్కవివర్యులై వ్రాసి నట్టి
గ్రంథరాజమ్ములే సుమా! కారణములు.

*నాఁడు వాల్మీకి లేక యీనాఁడు రామ
చంద్రుఁడే లేఁడు, వానిదౌ చరిత లేదు;
నాఁడు వ్యాసుండు లేక యీ నాఁడు పాండు
తనయులే లేరు, వారల ఘనత లేదు.

*ఈ వసుధ నేలి నట్టి మహీపు లెల్ల
కాల గ్రంథంపుఁ బుటలలోఁ
గనులు మూయ,
రాజరాజ నరేంద్రాది రాజు లెల్ల
బ్రతికియుంటకు హేతు వీ గ్రంథచయమె!

*బ్రహ్మదేవున కీ సృష్టిపట్ల కొంత
పక్షపాతము గూడిన నుండవచ్చు; కాని
భవ్యభావయమ్ముగల కవి బ్రహ్మ కెపుడు
పక్షపాతమ్ము లేదు భావమ్ములందు.

*సాహితీ సమరాంగణ సార్వభౌముఁ
డైన శ్రీకృష్ణదేవరాయలను మనకు
దక్కఁ జేసిన దాతఁడు పట్టి నట్టి
డాలుమాత్రమ్మె కాదు, గంటమ్ము విజయ

*కవిత వాగ్దేవి యైనచోఁ గవి విధాత;
కవిత మాతృదేవం యైనఁ గవి సుతుండు;
కవిత వారిజ మైనచోఁ గవియె సవిత;
అట్టి కవులకు కవితకు జోహరమ్ము.

0—0

స్వీకారము

శిష్టదర్శిని

గరివిడి శ్రీరామ్ నగర్ విజయనగరం జిల్లానుండి వెలువడుచున్న మాసపత్రిక. ప్రారంభసంచిక. శిష్టసేవాసమితి పక్షమున ప్రచురింపబడుచున్నది. ప్రధాన సంపాదకులు పి. సూర్యప్రకాశరావు. సంపాదకులు పి. వి. ఎస్. శాస్త్రి, భారతి, పి మోహన్ అనువారు వివిధ వ్యాసములు కవితలు గలిగి చక్కని పేపరు పై అందముగా ముద్రింపఁబడినది. వెల తెలియదు.

—0—

Regd. No. H/Rmy-42. Samalochana 1, March 19[illegible]



సరసింబాసిన వేయుకాలువల యోజన్ విష్ణునందైన శ్రీ
కరనానా ప్రకటావతారము లసంఖ్యాతంబు లుర్వీశులున్
సురలున్ బ్రాహ్మణసంయమీంద్రులు మహర్షుల్ విష్ణునంశాంశజుల్
హరి కృష్ణుండు బలానుజన్ముఁడట లేకా విష్ణుడౌ నేర్పడన్.

భగవంతుండగు విష్ణుఁడు, జగముల కెవ్వేళ రాక్షసవ్యథ గలుగున్
దగ నవ్వేళలఁ దడయక, యుగయుగములఁ బుట్టి కాచు నుద్యల్లీలన్.

అతిరహస్యమైన హరిజన్మకథనంబు మనుజుఁ డెవ్వఁడేని మాపురేపు
చాల భక్తితోడఁ జదివిన సంసార దుఃఖరాశిఁ బాసి తొలఁగిపోవు.



సమాలోచన 3,4,5,6,7,8,9,10 వార్షిక సంపుటముల వెల వరుసగా 20, 20,12,15,15,15,15,20రు. లు ఎం. ఓ. చేసినవారికి ఖర్చులు మేమే భరించి రిజిష్టర్డు పోస్టులో పంపగలము. వి. పి. పద్ధతి లేదు.

— సంపాదకుడు.

అడ్రసు :—
సంపాదకుడు : విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి
రిటైర్డు తెలుగు లెక్చరరు, వి. టి. జె. కాలేజి,
6-4-24, ఇన్నీసుపేట (త్యాగరాజనగర్),
రాజమండ్రి-1.

Editor, Printer and Publisher B. Sitharama Sastry, Printed at B. V. & Co., Press, Innispeta, Tyagaraja Nagar, Rajahmundry-1.